# HANNA KRUPA

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 6** **సంచిక : 12**


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | చీఫ్ ఎడిటర్ | 3 |
| బ్రాహ్మణ పూజారి..... | పరవస్తు | 4 |
| యజ్ఞము... | కీ॥శే॥ పండిట్ సి. హెచ్. ఫ్రాన్సిస్ | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| అపొస్తలుడైన ఎబినెజరు | అనువాదం : యస్.ఎ.టి.ఆర్.ప్రసాద్ | 10 |
| బ్రదర్ భక్తసింగ్ | డా॥ పి.చంద్రశేఖరరావు | 11 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 12 |
| మదర్ తెరీసా | యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| యెహోవాయందు.... | హన్నాకృప డెస్క్ | 18 |
| జనులు మిమ్మును.... | రెవ.డా॥యం.ఎస్.శాంతవర్ధన్, గుంటూరు | 19 |
| యేసును ఎదిరించి... | వి.జె.షద్రక్ | 20 |
| కరణం జ్ఞానశేఖర్ | సాక్ష్యము | 23 |
| మే నెల ప్రశ్న | హన్నాకృప డెస్క్ | 27 |
| అత్యంత ప్రియమైన అమ్మ | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 25 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 28 |
| ఏదినిజం?ఏదిఅబద్ధం? | వి.శేఖర్‌రెడ్డి, నెల్లూరు | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Hon. Editor :

**A.N.R. Zakkam**

D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital

Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur


## చందా వివరములు

సంవత్సర చందా : రూ.150

జీవిత చందా : రూ. 3000

పోషక చందా : రూ. 5000

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు


**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప,

54-1-23 (A), కృపాదానంవీధి, క్లాపేట,

6వ లైను, ఒంగోలు- 1.


హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

సంపాదకీయం

# నా కుటుంబము

6

దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదమని తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీనిగాను పురుషుని గాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా – మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి అన్నాడు. కనుక వెంటనే వారు పిల్లలను కనటం మొదలు పెట్టారు.

వారు పండు తినక ముందు – మానవులకు మరణం లేని రోజుల్లో ఆదాము హవ్వలకు వారి పిల్ల పిల్లలకు ఎంతమంది సంతానమో, ఎన్ని సంవత్సరాలు గడిచాయో తెలీదు. వారే దేవుని పిల్లలు, పాపమెరుగని పిల్లలు.

పండు తినిన తర్వాత దాదాపు 2000 సం॥లు గడిచిన తర్వాత అబ్రాహాము కథ ప్రారంభమైనది. అబ్రాము భార్యయైన శారాయి అతనికి పిల్లలను కనలేదు. అబ్రామునకు దేవుడు సంతానము ఇవ్వలేదు అనలేదు. ఇక్కడ సంతాన హీనతకు కారణం అబ్రాము కాదని స్పష్టంగా కనబడుతుంది. అబ్రాముకు శారాయి పిల్లలను కనలేదు. ఆమెకిష్టం లేదు. మన స్ఫూర్తిగా పిల్లలు కావాలని కోరలేదు. లేక తన అందం పోతుందని అనుకున్నదేమో. లేక పరాయి దేశాలలో ప్రాణ రక్షణలేదని అనుకున్నదేమో. ఏదిఏమైనా ఆమె పిల్లలను కనలేదు.

40 సం॥ల క్రితము మిషన్ ఆసుపత్రిలో – కడుపుకోసి బిడ్డను బయటకు తీసే సాంప్రదాయములేని రోజులలో – దేవుని భయము డాక్టర్లకి నర్సులకు ఉన్న రోజులలో – పదివేల మందిలో ఒక్కరికి కడుపు కోసే రోజులలో దేవుని మీద క్రైస్తవులకు విశ్వాసం వుండి బిడ్డలు దేవుని వలన బహుమానంగా ఇవ్వబడ తారని, పుట్టించిన దేవుని శక్తివలననే కుటుంబాలు నడుస్తుండే రోజులలో, నా స్నేహితుని భార్య తొలి కాన్పుకు ఒంగోలు మిషను ఆసుపత్రికి తీసికొని వెళ్లాము. ఆమె చాలా గంటలు నొప్పులు పడుతూనే వుంది. అక్కడ వున్న వైద్యురాలిని 'కాన్పు కష్టమా?' అని అడిగాను. 'నో.. షి ఈజ్ నాట్ కోపరేటింగ్' అని అంది. అంటే కాన్పు కావటానికి తల్లి సహకరించటం లేదు అని చెప్పింది.

కుటుంబ దీవెనకు భార్యాభర్తలు ఒకరికొకరు సహకరించాలి. పిల్లల సంగతి తర్వాత ముందు కుటుంబమును ఒక క్రొత్త కుటుంబమును ఈ లోకంలో ఏర్పడటానికి భార్యాభర్తలిద్దరూ ఒకరికొకరు సహకరించుకోవాల్సిన అగత్యం ఎంతో వుంది. భార్యాభర్తలు ఒకరికొకరు ఎలా పలకరించుకొని ఎలా సహకరించుకుంటారో పిల్లలు కూడ అదే బాణీలో వ్యవహరిస్తారు.

భార్యాభర్తలుగా కలిసిన కుటుంబంలో సంవత్సరాలు గడచే కొలది దేవుని వలన బహుమానముగాను స్వాస్థ్యంగాను బిడ్డలను పొందిన తరువాత ఏర్పడిన కుటుంబం సంవత్సరాలు గడచి బిడ్డలు ఎదిగి మొదటి బిడ్డ విద్య కొరకు గాని, ఎదిగి వివాహం చేసుకొని దైవచిత్తానుసారంగా వేరైనప్పుడు కుటుంబంలోని మాధుర్యం తప్పిపోతుంది, తగ్గిపోతుంది.

బిడ్డలు పుట్టిన తర్వాత వారు చిన్నవారై వారికి వారుగా మంచిచెడ్డలను ఎరిగిన తరువాత తల్లిదండ్రుల అజమాయిషి అవసరం లేదన్న అభిప్రాయం కలిగిన తర్వాత కుటుంబంలోని మాధుర్యం తగ్గిపోతుంది.

సాధారణ సహజమైన పరిస్థితులలో కూడ బిడ్డలు దూరమైన తర్వాత కూడ ఏ కుటుంబము నుండి వారు ఉద్భవించారో ఆ కుటుంబము యొక్క లక్షణాలు వారి వెంట తీసికొని వెళ్తారు. కనుక పెద్ద పిల్లలకు పద్దెనిమిది సంవత్సరాలు రాకముందే ఏదైనా కుటుంబము అని పిలువబడుతుంది.

మనము జీవిస్తున్న సంఘములో కుటుంబము యొక్క గౌరవము ఆ యింటి తండ్రిపైనే ఆధారపడియుంటుంది. భార్య అయినా బిడ్డలైనా సంఘములోను ఇంటిలోను తండ్రియొక్క నడవడిని బట్టి అతనికి లోబడి యుంటారు. తండ్రి కోపిష్టి అని లోబడేవారు అతనివలె కోపిష్టులైపోతారు.

అందుకనే పౌలు తిమోతికి ఇలా వ్రాశాడు – ఇంటి యజమాని సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై వుండవలెను. సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు తన యింటి వారిని బాగుగా ఏలువాడై యుండవలెను.

సాక్ష్యము



# బ్రాహ్మణ పూజారి సత్యాన్వేషణ

**" విహ్వ్య గోప్తారాం మహక్యాదధిన కర్యుంతి హన్వా యాన పర్యతాసీన్ "**

కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము. గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే అని కీర్తన గ్రంథములో చెప్పబడింది. గనుక ఇది నీవిచ్చిన స్వాస్థ్యము. నీవు దీనిని మంచిగా మార్చి మహిమ పొందుము లేదా నాకు వద్దు ఈ చెడ్డ యీవి నీది నీవే తీసుకొనుము. సూర్యోదయము లోగా ఏదో స్థిరపరచుము అని దీర్ఘంగా రాత్రి 12 గంటల వరకు ప్రార్థించుచుంటిని. కుమారుడు వేకువ జామున మేల్కొని ఆడుకుంటున్నాడు. ఈ మధ్య తనకెప్పుడు నిద్ర పట్టిందో ఎప్పుడు మేల్కొనెనో నాకు తెలియదు. నేను ప్రార్థనయందు అలసి నిద్రపోతిని. వాడు నన్ను తట్టి తన చిరు చేతులతో తన కడుపు మీద కొట్టుకుంటూ తన భాషలో ఏదో నాతో చెప్తున్నట్లున్నాడు. ఆ భాష నాకర్థంకాక నేను మూగభాషలో దేవునికి స్తోత్రములు అర్పించాను. ఆ రాత్రి ప్రభువు గాయపడిన తన కరుణాహస్తముతో కిరణ్ ఉదరమును స్పర్శించి ఆ గాయమును స్వస్థపరచెను. నేటి వరకు ఆ వ్యాధి మరెన్నడు కనిపించలేదు. దేవునికి మేము కృతజ్ఞులము.

ప్రియచదువరీ! నీకేదైనా వ్యాధివుంటే వెంటనే మోకరించి యేసుప్రభువును ప్రార్థించుము. సమీపములో నున్న చర్చికి పోయి అక్కడ వున్న దైవజనుని యొద్ద ప్రార్థన చేయించు కొనుము. ప్రభువు నిన్ను స్పర్శించి స్వస్థతననుగ్రహించును. అక్కడకు ఒక సం॥ము పోయిన పిమ్మట రెబెక్కాగారి ఉదరములో హెర్నియా ఏర్పడినది. నేనింకనూ ఉద్యోగములోనే వున్నాను. ఆమె వైద్య చికిత్స కొరకు చాల మట్టుకు ఆర్థింకంగా లేమిలో వున్నాను. రాత్రులు ఏకాంతముగా ప్రార్థించేవాడను. వైద్యులు హెర్నియా ఆపరేషన్ చేయించమన్నారు. నేను కొద్దిగ ఆలస్యం చేశాను అప్పటికి మూడేళ్ళు గడిచినవి. శారీరకంగా రెబెక్కాగారు చాల బలహీనమైపోయారు. ఖుర్దారోడ్‌లోవున్న విశ్వాసులనేకులు మాకు గృహపరిచర్యలో చాలా సహాయం చేస్తుండేవారు. వారందరిని దేవుడు ఆశీర్వదించునుగాక. శస్త్రచికిత్స చేయించాలి? ఎక్కడ? ఎలా? అదే అర్థంగాక దేవుని అడుగుచు వున్నాము. ఒకరోజు రాత్రి నేను ప్రార్థించు చుండగా 'నూతనంగా నిర్మాణం చేయబడిన పలాసలోని సంఘమునకు నీవు వెళ్ళుము' అని ప్రభువు స్వరం విని ఆ ఆదివారం వేకువ జామున మెయిల్‌లో పలాసా వెళ్ళాను. ఆ సంఘపు దైవ జనునితో కలిసి మాట్లాడగా ఆయన నా మాటలను విశ్వసించి తన సంఘ విశ్వాసులందరితో నా విషయం చెప్పాడు. రెవ. డి. జాన్ అప్పారావుగారు నూతనంగా సంఘమునచ్చట స్థాపించి పరిచర్య చేస్తున్నట్లు నాకెన్నడును తెలియదు. తన సంఘంలో ఆరాధన దినమునాడు నన్ను సాక్ష్యమిమ్మని కోరిరి. నా సాక్ష్యము విన్న పిమ్మట విశ్వాసులు యావన్మంది, సంఘ పెద్దలందరును కలిసి 'మీరు మీ భార్యను ఇక్కడకు తీసికొని రండి తక్కిన విషయాలు ప్రభువు చూచుకొనును' అని నన్ను ధైర్యముతో ప్రోత్సహించిరి. నేను వెంటనే ఆ దినము తిరిగి శ్రీకాకుళం జిల్లా పలాసా నుండి ఖుర్దారోడ్ వచ్చాను. రెండవ రోజున ఆఫీసుకు సెలవుపెట్టి భార్యను నా ఇద్దరు పిల్లలను తీసుకొని పలాస ప్రయాణమయ్యాను. రెబెక్కాగారిని పలాస వైద్యశాలలో చేర్పించి ప్రార్థనలు చేసిరి. ఆపరేషన్ సమయ మందు రెబెక్కాగారు కోమాలోకి (అనగా తుది ఊపిరిలోనికి) వచ్చిరి. ఆమె కొరకు సంఘములో అనేకులు ప్రార్థించు చుండగా రెబెక్కాగారు ఆపరేషన్ థియేటర్ నుండి వెలుపల తన గదిలోనికి పంపబడ్డారు. అప్పుడామెకు స్పృహ లేదు. ఆ సమయమందు ఆమె ఒక దర్శనమును చూచుచున్నారు. కొన్ని నల్లని దూతలు వచ్చి ఆమెను తీసుకొని వెళ్ళిపోవు చుండగా మరి కొన్ని తెల్లని దూతలు వచ్చి వారితో యుద్ధము చేయుచుండగా వేరొక పెద్ద దూత చేత కత్తిబూని ఆ నల్లని దూతలను గద్దింపగా ఆవి రెబెక్కాగారిని విడిచి పారిపోయెను. ఆమెకు మెలకువ కలిగి స్పృహలోనికి వచ్చెను. ఆమెకు జరిగిన ఈ సంగతిని మాతో చెప్పగా మేము తెలుసుకుంటిమి.

ఆ సంఘ పెద్దలు సహో. ఎన్. సూర్యనారాయణ తన సతీమణిగారైన సహో. విజయకుమారి మరియు సహో. జార్జ్‌గారును తన సతీమణి పుష్పమ్మగారు అనేక విధాలుగా మాకు పరిచర్య చేయగలందులకు మరియు సహాయం చేయగలందులకు ప్రభువు వారి ద్వారా మాపై కటాక్షించినారు. ఆ ఉభయ కుటుంబాలను దేవుడు ఆశీర్వదించునుగాక. 'నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొను వాడగును. నన్ను చేర్చుకొను వాడు నన్ను పంపిన వానిని చేర్చుకొను వాడగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను' అని యోహాను 13:20లో యేసుప్రభువు చెప్పిన ప్రకారం

వీరు నన్ను కాదు యేసును చేర్చుకొని ఆయనకు పరిచర్య చేసిన వారైరి. ఆ సంఘకాపరియైన రెవ.డి. జాన్ అప్పారావు గారికి నా కృతజ్ఞతలు.

1981 జనవరి 27,28,29 తేదీలలో బైబిలు మిషన్ వారి మహాసభలు గుంటూరులో జరుగుచుండెను. ఆహ్వాన మందుకొని దైవపరిచర్యలో వెళ్ళియుంటిని. ఆ సభలనంతరం గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో దైవసేవలో తిరిగి, ఒరిస్సా రాష్ట్రానికి వెళ్ళిపోయాను. ఇంటికి చేరేటప్పటికి రెబెక్కాగారికి సీరియస్‌గా వుంది. వైద్యుని యొద్దకు తీసికొని వెళ్ళగా ఆమె కడుపులో మరలా హెర్నియా అయినదని వైద్యులు చెప్పారు. అప్పటికే ఆమెకు మూడు సార్లు ఆపరేషన్ అయినది ఇది నాల్గవసారి. ప్రభువు సన్నిధిలో కొన్నాళ్లు కనిపెట్టెదమని ప్రార్థనలు చేస్తుండేవారము. పిల్లలకు కూడ తరచు అస్వస్థత సంభవిస్తుండేది. ఇటువంటి ఘోరమైన శోధనలతో కూడిన శ్రమ దినములవి. పిల్లలిద్దరు ఎక్కువగా పాలమీద ఆధారపడి వుండేవారు.

1981లో రెబెక్కాగారికి నా ఇద్దరు కుమారులకును చికిత్స చేయించుటలో ఆర్థికముగా చాలా వెనుక బడితిని. ఫిబ్రవరి 10వ తేది ఉదయం పది గంటలకు ఆఫీసుకు వెళ్తుండగా రెబెక్కాగారు నాతో 'శ్రీవారూ! పాలపిండి రెండు దినములలో చెల్లిపోతుంది. వెంటనే పాలడబ్బా తేవాలండీ' అని అనగా 'ఆపత్కాలమందు యెహోవా నీకుత్తరమిచ్చునుగాక' అని కీర్తన 20:1లో వుంది అని జవాబు చెప్పాను. ఆమె చిన్నగ నవ్వి తన పనిలో నిమగ్నురాలైంది. మూడవ దినము ఉదయం పది గంటలకు ఆఫీసుకు వెళ్తుండగా 'శ్రీవారూ! ఆఫీసులో స్నేహితుల నుండి 50 రూపాయలు అప్పు తేకూడదా? జీతము వచ్చిన వెంటనే మరల ఇవ్వవచ్చునుగా' అని అంది. 'ఎందుకూ' అని నేను అడుగగా 'అదేనండీ, పాలడబ్బా పిల్లవాని గురించి తేవద్దూ' అని అడిగింది. 'ఓకే, డోంట్‌వర్రీ, దేవుడు అనుగ్రహిస్తాడు' అని అంటూ ద్వారం దాటి నడుస్తూ, కిటికీ దగ్గర నిలబడి 'సాయంత్రంలోగా మన ప్రభువు పాలడబ్బా పంపిస్తాడు' అని అన్నాను. ఆమె ఆనందం పట్టరానంతగా వుంది.

మధ్యాహ్నం ఒంటిగంట అయింది. భోజనం కొరకు ఎవరింటికి వారు వెళ్లిపోయారు. కొంతమంది హోటల్స్ మీద పడ్డారు. నేను ఒంటరిగా మిగిలాను. మా ఆఫీసరుగారి ఛాంబర్‌రూంలోకి ప్రవేశిస్తుండగా 'నా పిల్లలు ఒకరికి అప్పిస్తారుగాని అప్పు అడగరు' అనే మాట నా చెవులలో గింగురుమన్నది. అంతే మా ఆఫీసరుగారి రూములో ఒక అడుగు వెలుపల ఒక అడుగు బయట వుండగా వెంటనే వెనుదిరగ బోగా మా ఆఫీసరుగారు 'యెస్ మిస్టర్ పరవస్తూ, కమిన్ ప్లీజ్' అని నన్ను ఆహ్వానించారు. ఛాంబర్‌లో ప్రవేశించాను. ఆఫీసు సంబంధమైన విషయాలు కొన్ని చర్చించాను. తరువాత 'ఏమైనా సహాయం కావాలా?' అని అడిగాడు. ఎందుకంటే ఆయన ఆఫీసులో వున్న స్టాఫ్‌కు అనేక విధాలుగా అనేకసార్లు సహాయపడేవాడు. గనుక అలవాటు చొప్పున నన్నలా అడిగాడు. 'రాజుల సహాయం కోరుటకంటే యెహోవాను ఆశ్రయించుట మేలు' అనే వాక్యం స్మరణకు వచ్చింది. ఆఫీసరుగారు అడిగే ప్రశ్నకు 'అవును సార్, వంద రూపాయలు ఇవ్వండి' అనే మాటకు బదులు 'థాంక్యూ సార్, నో ప్లీజ్' అని చెప్పి సెలవు తీసుకున్నాను. మధ్యాహ్నం ఆఫీసులో కూర్చుని వున్నానే కాని పని చేయటం లేదు. మధ్యాహ్నమంతా ఆలోచన. ఫైలు తెరచి ఏదైనా పని చేద్దామంటే 'శ్రీవారూ, పాలపిండి చెల్లిపోయిందండీ' అనే స్వరం చెవులలో వినబడు తుంది. ఈలోగా టైపిస్టు వచ్చి 'గుడాఫ్టర్నూన్ సార్' అని నమస్కరిస్తూ ఎదురుగావున్న కుర్చీలో కూర్చుని నా కుటుంబ యోగక్షేమాలు తెలుసు కుంటున్నాడు. ఆయన ఎంతో ఆప్యాయంగా మాట్లాడుచుండగా 'ఒక వంద రూపాయలుంటే ఇవ్వండి' అనే మాట పెదాల వరకు వచ్చింది. వెంటనే దుష్టుడు వీనిని పంపించి నన్ను విశ్వాసం నుండి అవిశ్వాసం లోనికి తొలగించి దేవుని మీద ఆధారపడుటకు బదులు మనుష్యులపై ఆధారపడేటట్లు బలహీనపరచుచున్నాడన్న సత్యాన్ని గుర్తించుటకు దైవాత్మ నాకు సహకరించెను. అందుచేత ఆ విషయాన్ని (కుటుంబ విషయాన్ని) ఆయనతో ప్రస్తావించ లేదు. ఆయన వెళ్లిపోయిన తర్వాత చాలావరకు ఫైల్లో ఏదో చూస్తున్నట్లు కూర్చున్నాను. 'సార్ మీకు ఓటీ వుందా?' అని ఒకని స్వరము విని టైం చూస్తే ఐదున్నర అయింది. వెంటనే బయలుదేరి ఆరు గంటలకు ఇంటికి చేరుకున్నాను. ఇంటి కింకా కొంచెం దూరంలో వుండగా మా కిరణ్ ఏడుపు స్వరము వినబడింది. ఆ స్వరం విన్న నాకు గుండెదడ ఎక్కువైంది. మనస్సులోనే ప్రార్థించుకుంటూ ఇంటిగుమ్మంలోకి అడుగు పెట్టిన వెంటనే 'శ్రీవారూ, మధ్యాహ్నమే పాలపిండి చెల్లి పోయిందండీ. పంచదార నీళ్లు పడుతున్నాను. పాలడబ్బా తెచ్చారా? తేలేదా? అప్పు ఎవ్వరూ యివ్వలేదా? మీ ఆఫీసరు చాలామంచి వారుగదండీ? మీరాయనను అడగలేదా? సమా ధానం చెప్పరేమి? అని అడుగుతుంది.

# యజ్ఞము

పండిత సి.హెచ్. ఫ్రాన్సిస్

3. ప్రజాపతి మరణమును జయించి మానవునకున్న మరణ భయమును బాపవలసియున్నది. కావున ఆ పిల్లలు (మానవులు) రక్త మాంసములుగలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని అనగా సాతానును మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ. 2:13,14). కాబట్టి మరణమును జయించి మరణ దాసత్వము నుండి మర్త్యులను రక్షించుటకు క్రీస్తు సిలువ వేయబడెను.

4. పూర్వకాలమందు ఆర్యులేమి, అనార్యులేమి, యూదులేమి యొనర్చిన ఆయా యజ్ఞయాగములు రాబోవు దాని ఛాయయేగాని నిజస్వరూపం క్రీస్తులో యున్నది (కొలొస్సి. 2:17). కావున వాటికి సంపూర్ణ సిద్ధి కలిగించుటకై క్రీస్తు సిలువకప్పగించుకొనెను. క్రీస్తు మన పాపముల నిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్కబలిని అర్పించి.. ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడిన వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు (హెబ్రీ. 10:10-14).

5. సకల మానవులు పాప పురుషుని జయించలేక ఓడిపోయిరి. క్రీస్తు ఆ పాప పురుషుని జయించి సిలువచేత ఓడించి వాని ప్రధానులను, అధికారులను నిరాయుధులుగా చేసి జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా కనుపరచుటకై సిలువ వేయబడెను (కొలొస్స. 2:15).

6. మన పాపముల వలన మనము దేవుని శత్రువులమై యుండగా క్రీస్తు మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడినవారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము (రోమా 5:10). క్రీస్తు అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు. ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి ఆయనద్వారా సమస్తమును అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రికి అభీష్టమాయెను. గనుక క్రీస్తు సిలువ వేయబడెను (కొలొస్సి. 1:17,22).

7. అందరి కొరకు ఒకడు మృతినొందెను గనుక అందరును మృతినొందిరనియు, జీవించువారిక మీదట తమ కొరకుకాక తమ నిమిత్తము మృతినొంది తిరిగి లేచిన వానికొరకే జీవించుటకు క్రీస్తు అందరి కొరకు మృతినొందెననియు నిశ్చయించుకొనుటకై యేసు సిలువ వేయబడెను (1కొరింధీ. 5:14).

8. పితృపారంపర్యమైన వ్యర్థప్రవర్తనను మనము విడిచి పెట్టునట్లుగా వెండి బంగారములవంటి క్షయవస్తువులచేత మనము విమోచింపబడలేదుగాని తన అమూల్యమైన రక్తముచేత మనలను విమోచించుటకై క్రీస్తు సిలువ వేయబడెను. గాని విశ్వాసులైన వారి నిమిత్తము కడవరి కాలమందు ప్రత్యక్షపరచబడెను (1పేతురు 1:18,19).

9. మనము పాపముల విషయమై చనిపోయి నీతి విష యమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మనము స్వస్థత పొందితిమి (1పేతురు 2:24).

10. మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు ఆత్మ విషయములో బ్రతికింపబడి, పాపము విషయములలో ఒక్కసారే శ్రమపడెను. ఆయన పరలోకమునకు వెళ్లి దూతల మీదను, అధికారుల మీదను, శక్తుల మీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వ మున ఉన్నాడు (1పేతురు 3:18-23).

11. సిలువ వేయబడుటకు పూర్వమే యేసు పదేపదే తాను యెరూషలేముకు వెళ్లి పెద్దలచేతను ప్రధానయాజకుల చేతను శాస్త్రులచేతను అనేక హింసలు పొంది చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యమని తన శిష్యులకు తెలియ జేయుటయే గాక, ఇది నా రక్తము అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము అని చెప్పియుండెను. గనుక ఆయన సిలువవేయబడెను (మత్తయి 16:21; 17:22-33; 20:18,19,26,28).

12. కయప అను ఒకడు ప్రధానయాజకుడైయుండి వారితో మీకేమియు తెలియదు. జనమంతయు నశింపకుండునట్లు

ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉప యుక్తమని మీరు ఆలోచించుకొనరు అని చెప్పెను. మరియు అతడు యేసు ఆ జనము కొరకు మాత్రమేగాక చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనై యున్నాడని ప్రవచించెను. కాగా ఆ దినమునుండి వారు ఆయనను చంపనాలోచించుచుండిరి కాబట్టి క్రీస్తు సిలువ వేయబడెను (యోహాను 11:49-52).

యేసుక్రీస్తు మృత్యుంజయుడై లేచిన తరువాత – 'నేనే ఆయనను అనుటకు నా చేతులను నా పాదములను చూడుడు; నన్ను పట్టి చూడుడు. నాకున్నట్టుగా మీరు చూచుచున్న యెముకలును, మాంసమును భూతమున కుండవని చెప్పి తన చేతులను, పాదములను వారికి చూపెను. ఆయన మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి – క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరిట మారుమన స్సును, పాపక్షమాపణను ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులని చెప్పి పరలోకము నకు ఆరోహణుడాయెను (లూకా 24:37-51).

లేఖనముల ప్రకారము క్రీస్తు మ్రానుపై యజ్ఞము చేసెను. అప్పుడు కొన్ని గంటలలో వందల సంవత్సరము లకు పూర్వమే ప్రవక్తలు వ్రాసిన ఆయా లేఖన భాగములు నెరవేరెను.

ఆర్యయువక పరిషత్‌వారు తనను తాను రక్షించుకోలేని క్రీస్తు యితరులనెట్లు రక్షిస్తాడు? అను తమ పత్రిక 1వ పుటలో ప్రకటించినదేమనగా....

"పుట్టిన ప్రతి ప్రాని మరణించుట సహజము, మరియు అవసరము. 'జాతస్యహి ధృవో మృత్యుః' అట్టిచో పాపులే మరణించెదరనుట ప్రకృతి విరుద్ధము. మహా పురుషులెల్లను మరణించినారు. క్రీస్తు మరణించినాడు. వీరంతా పాపులేనా? పాపులను ఉద్ధరించుటకు క్రీస్తు పుట్టినచో 2000 సం॥లకు పూర్వపు వారెవరు పాపముల నుండి ఉద్ధరింపబడలేదా? అతడు మరణించిన తరువాత పాపులను యెవరు ఉద్ధరిస్తు న్నారు? క్రైస్తవులు పాపులైన అగుదురుగాక. కాని క్రైస్తవులు కానివారు మాత్రము పాపులు కారు" (1వపేజీలో).

**విమర్శ:** ఆది మానవ దంపతులగు ఆదాము హవ్వలు తల్లిదండ్రులకు పుట్టలేదు. దేవుడైన యెహోవా వారిని సృజించెను. వారు యవ్వనులేనని ఋగ్వేదములో కూడ వ్రాయబడింది (మండలం 8, సూక్తం 30, ఋక్కు). ఆదాము మనుస్మృతిలో స్వాయంభువ మనువని లిఖించ బడెను. 'మననాత్ మానవః'ర ఆది మనువగు అతని సంతతి వారే మానవులని మనుస్మృ ద్వితీయాధ్యాయమందు గలదు. అతని నుండియే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు జనించిరని మొదటి వేదమగు ఋగ్వేదములో దశమ మండలం తొంబది యవ సూక్తం, పంద్రెండవ మంత్రంలో వ్రాయబడింది.

'పాపాదవశ్యం మరణం ప్రయాతి' అను నీతిశాస్త్ర వచనానుసారముగా ఆది నరులగు ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞను మీరినందున పాపులైరి గనుక వారు పాపఫలితమగు మరణమును పొందిరి. 'దేవుడు నరులను యథార్థవంతు లనుగా పుట్టించెను; గాని, వారు వివిధమైన తంత్రములను కల్పించుకొనియున్నారు' (ప్రసంగి 7:29). 'ఏ భేదము లేదు; అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహి మను పొందలేక పోవుచున్నారు' (రోమా 3:23). కనుక పాపులై పతితులనబడుచున్నారు.

కాబట్టి ఆర్యులేమి, అనార్యులేమి ఆది తల్లియగు 'హవ్వవతి' అని భవిష్యత్ పురాణం, ప్రతిసర్గ పర్వములో చెప్పబడిన 'హవ్వ'కు పుట్టిన వారేయని గ్రహింపగలము.

**పాఠకులకు గమనిక**

ఈ సంవత్సరము (2008) నుండి పత్రిక 32 పేజీలకు పెంచడమైనది. సంవత్సర చందా **150/-** రూపాయలకు పెంచడమైనది. మేము పంపించే పత్రిక 90% మందికి ఉచితంగా వెళ్తుంది. ఈ పత్రిక ఉచితంగా పొందుతున్న వారిలో ఎక్కువ మంది అన్యజనులే. అంటే చందా పంపించే కొద్దిమంది ద్వారానే ఈ పత్రిక నడిపించ బడుతుంది. క్రమం తప్పకుండా చందా పంపే వారు మా సాహిత్య సేవలో మమ్ములను అర్థం చేసుకుని మాతో సహకరిస్తున్నందుకు వారికి మా కృతజ్ఞతలు. చందా పంపదలచిన వారు మా యొక్క బ్యాంక్ (S.B.I.) ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10957294362** ద్వారా పంపవచ్చును. కనుక పాఠకులు గమనించ ప్రార్థన.

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

**రక్షణ యొక్క శాశ్వత భద్రత** అనగా రక్షింపబడిన వ్యక్తి ఎన్నటికిని తన రక్షణను పోగొట్టుకొనడు అనునది ఒక గొప్ప అంశము. ఇది పరిశుద్ధ గ్రంథములో విశేషంగా విశదీకరించ బడినది. పరిశుద్ధ గ్రంథములోని ముఖ్య అంశాలను అనగా దేవుని సంకల్పములను, ప్రణాళికలను వాటి పనితీరును మనం గ్రహించగలిగితే ఈ **శాశ్వత భద్రత** అను సత్యము మనకు స్పష్టంగా కనబడుతుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే! ఒకసారి రక్షింపబడిన వ్యక్తి తాను పాపం చేసినప్పటికీ ఆ పాపమునకు శిక్ష అనుభవిస్తాడే గాని నిత్యజీవమును పోగొట్టుకొనడు. ఈ మాట చదువగానే కొంతమందికి ఈ పుస్తకం మూసివేయాలనిపిస్తుంది కదూ! దయచేసి ఆ పని మాత్రం చేయకండి. పరిశుద్ధ గ్రంథములోని గొప్ప సాక్ష్యాలతో ఈ సంగతిని తదుపరి భాగములలో ఋజువు చేయబడుతుంది. మేము ఋజువు చేయలేకపోతే అప్పుడు ఈ పుస్తకమే మూసివేస్తాము.

అసలు రక్షణ పొందిన వ్యక్తి పునరుత్థానమైన తరువాత మొదట క్రీస్తుయేసు వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించి ఆ తరువాత నిత్యజీవములోకి ప్రవేశిస్తాడు. అనగా రక్షింపబడినవారు వెయ్యేండ్ల పరిపాలనలోను, ఆ తరువాత నిత్యజీవమునకును అర్హులు. క్రీస్తు యొక్క వెయ్యేండ్ల పరిపాలననే దేవుని రాజ్యమని, పరలోకరాజ్యమని బైబిలులో తర్జుమా చేయబడింది. అయితే నిత్యజీవము అనేది రాజ్యము కాదు అది ఒక స్థితి.

వెయ్యేండ్ల పరిపాలనలోనే విశ్వాసులు తమ క్రియలకు తగినట్లుగా అనగా వారు రక్షించబడిన తరువాత క్రైస్తవ జీవితంలో వారు నడిచిన తీరును బట్టి ఫలములుగాని, శిక్షలు గాని పొందుతారు. నిత్యజీవమనేది దేవుని కృపలో మన విశ్వాసమునుబట్టి ఉచితంగా లభించునది. క్రియల వలన కాదు (ఎఫెసి. 2:8,9).

వెయ్యేండ్ల పరిపాలన, నిత్యజీవము ఈ రెండింటిని ఒకదానికొకటి కలిపి బోధించుట వలననే ఈ తికమక అంతా ఏర్పడినది. అంటే రక్షణను పోగొట్టుకుంటామనే భావం విశ్వాసులలో ఏర్పడినది. ఏది ఏమైనా ఒక చిన్న పుస్తకంలో ఈ సత్యాలన్నీ ఇమడ్చుటం కష్టమే! అయినప్పటికి ఈ అంశం మీద పూర్తి వివరణ ఇచ్చుటకు పరిశుద్ధాత్మ దేవుడు మాకు సహాయపడినందుకు చాల ఆనందిస్తున్నాము.

పరిశుద్ధ గ్రంథమును తర్జుమా చేయుటలో కూడా చాలా పొరపాట్లు జరిగినవి. దానికి కారణము వ్యాఖ్యాన పాలన సూత్రాలను తర్జుమా చేయువారు పాటించక పోవడం. లేఖన వాక్యభాగాలు తర్జుమా చేయునపుడు ఈ క్రింది విషయాలను పరిగణలోనికి తీసుకోవాలి.

1. వాటి సాంస్కృతిక సందర్భాన్ని గమనించాలి.
2. వాటి చారిత్రాత్మకమైన పరిస్థితులు పరిగణలోనికి తీసుకోవాలి.
3. ఏ సందర్భంలో చెప్పబడినవో గమనించాలి. (ఇది చాలా ముఖ్యం)
4. పరిశుద్ధ గ్రంథము యొక్క మూల ఉద్దేశం గమనించాలి
5. మరి ముఖ్యంగా గ్రహించడానికి కష్టముగా వున్న వాక్య భాగాలను ఆ అంశము మీద తేటగా వున్నట్టి ఇతర లేఖనాలతో పరిశీలించాలి.

దేవావేశము వలన కలిగిన దేవుని వాక్యము (2తిమో. 3:16; 2పేతురు 1:21) తనకు తానే విభజించుకొనదు. ఒక వాక్యభాగం మరొకదానికి భిన్నంగా కనబడితే మన గ్రహింపులో తేడా ఉన్నదన్న మాట. ఒక వచనము సరిగా అనువదించబడలేదన్న మాట. కాలమునకు, స్థలమునకు మనలాగా పరిమితం కాని వాడగు, సర్వజ్ఞానము గల శాశ్వత దేవుని అనంతమగు వాక్యముతో మనము వ్యవహరించుచున్నామని గుర్తుంచుకోవాలి.

తన మహిమ నిమిత్తము యుగములకు పూర్వమే నిర్ణయించబడి మర్మముగా వున్న దేవుని జ్ఞానమును ప్రకృతి సంబంధమైన పురుషుడు గ్రహించలేడు (1కొరింథి. 2:14). విశ్వాసి యొక్క ఆత్మయందు నివసించు దేవుని ఆత్మతో, విశ్వాసి యొక్క ఆత్మ సంభాషించుచుండగా మాత్రమే దేవుని కార్యములు అర్ధము కాగలదు (దేవుని ఆత్మ మాత్రమే లోతైన మర్మములను పరిశోధించి తెలుసుకొనగలదు). ఆయనను ప్రేమించువారి కొరకు దేవుడు సిద్ధపరచి వుంచినవి ఆత్మ మూలముగానే వివేచింపబడి బోధించబడతాయి కాని ప్రకృతి సంబంధమైన మానవుని ఆలోచనలతో, తలంపులతో దేవుని కార్యములను గ్రహించలేము (1కొరింథి. 2:9). దేవుని తలం

పులు మన తలంపుల కంటే హెచ్చుగా ఉంటాయి. భూమి కంటే ఆకాశములు ఎంత ఉన్నతముగా ఉన్నాయో అంత ఉన్నతమైనవిగా ఉంటాయి (యెషయా 55:8,9). కాబట్టి ఆయనను గూర్చిన జ్ఞానము కొరకును, జ్ఞానాత్మ కొరకును, ప్రత్యక్షత కొరకును, ప్రార్ధన పూర్వకంగా దేవుని వాక్యమును ధ్యానించుకోవాలి. మర్మమైయున్న దేవుని సంగతులను ఆత్మీయమైన గ్రహింపు వలననే మనము తెలుసుకొనగలము (1కొరింథి. 2:10-13; ఎఫెసి. 1:17; కొలస్సీ. 1:19-13). ఈ వ్యాసంలో ఇవ్వబడిన వచనాలన్నింటిని జాగ్రత్తగా ధ్యానం చేయవలసినదిగా కోరుచున్నాము. సరిగా గ్రహించునట్లుగా పరిశుద్ధాత్ముడు మనకు సహాయపడును గాక!

పాత నిబంధన మొదట హెబ్రీ భాషలో వ్రాయబడినది. ఇది ఇశ్రాయేలీయుల భాష. క్రొత్త నిబంధన యావత్తు మొదట గ్రీకు భాషలో వ్రాయబడినది. అది యేసు జీవించిన కాలంలో వాడుకలో వున్న గ్రీకు భాష. అప్పట్నుండి బైబిలు ఎన్నో భాషల లోనికి, మన తెలుగు భాషలోనికి కూడా అనువదింపబడినది. పరిశుద్ధ గ్రంథంలో విశ్వాసి రక్షణ యొక్క నిత్య భద్రతను గురించి విశదంగా, స్పష్టంగా చెప్పబడిన లేఖనాలు ఎన్నో వున్నాయి. అందులో కొన్ని లేఖనాలు తప్పుగా వ్యాఖ్యానం చేయబడినవి (చేయబడుతున్నాయి). దీనికి కొన్ని కారణాలు ఏవనగా-

1. దేవుని రాజ్యము గురించి అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన గురించిన సత్యముల యెడల సరైన దృష్టి అవగాహన లేకపోవుట. విశ్వాసి యొక్క క్రైస్తవ జీవన విధానములో అతను నడిచిన నడవడికకు తగిన బహుమానం గాని, శిక్షగాని ఈ వెయ్యేండ్ల పరిపాలన అనగా దేవుని రాజ్యములోనే ఉంటుంది కాని శాశ్వతంగా తప్పిపోవటంతో ఏ సంబంధము లేదని గ్రహించకపోవడం (ఈ విషయం తరువాత పేజీలలో వివరించబడినది).

2. రక్షణ విషయంలో ధర్మశాస్త్రమును, కృపను కలిపి బోధించుట వలన కృపచేతనే రక్షణ అను ముఖ్యమైన సత్యమును నిరాకరించుట.

3. చర్చితో ఇశ్రాయేలును కలిపి తికమక పెట్టుట.

4. ఆదికాండము 1:26,27లో వ్రాయబడినట్లు ఏలుట కొరకు దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. ఇది దేవుని శాశ్వత సంకల్పమను విషయంపై అవగాహన లేకపోవుట (ఇది గ్రహించకపోతే పరిశుద్ధ గ్రంథం స్పష్టంగా అర్ధం కాదు).

5. శాశ్వత జీవము అనగా నిత్యజీవము అనునది దేవుని యొక్క కృపలో ఉచిత వరమని గ్రహించకపోవుట. క్రీస్తు యొక్క తీర్పు సింహాసనము యెదుట విశ్వాసులు మాత్రమే పోగుచేయబడి వారివారి క్రియలనుబట్టి అనుకూల, ప్రతికూల బహుమానాలు పొందుతారు కాని నిత్యజీవములో కాదు అనే గ్రహింపు లేకపోవుట (2కొరింథి. 2:10).

6. విశ్వాసికి దేవునికి ఉన్న సంబంధము సరిగా గ్రహించకపోవుట. విశ్వాసి ఆయన వలన పుట్టిన శిశువు. అనగా నూతన సృష్టి మరియు కుమారుని సారూప్యమునకు అనుగుణంగా ఉండుటకై ముందుగానే అనగా జగత్ పునాది వేయబడక మునుపే నిర్ణయింపబడెనని ఎరుగక పోవుట.

7. క్రీస్తు చేసి ముగించిన కార్యమునందు మన రక్షణ కొరకైన గొప్ప సంగతులు ఇమిడి వున్నవని గ్రహించకపోవుట. ప్రభువైన యేసు సిలువలో వ్రేలాడుతూ ఆఖరిగా 'సమాప్తమైనది' అని పలికినపుడు యోహాను 3:16లోని ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. దేవుని సంకల్పమును పూర్తిచేశాడు. మానవ జాతి యొక్క రక్షణ మరియు విమోచన కొరకు తండ్రి ఆయనకు అప్పగించిన కార్యమును సంపూర్తి చేశాడు. కాబట్టి దేవునికి సంబంధించినంత వరకు ఆయన శాశ్వతమైన దృక్పధముతో విశ్వసించిన వారందరికి ఆ బలియాగము వలన నిత్యజీవము అనుగ్రహించబడినది. ఈ సత్యము క్రైస్తవులు గ్రహించనంత వరకు తిరిగి జన్మించిన క్రైస్తవుడు క్రైస్తవ జీవన విధానములో తాము చేసిన తప్పుల వలన నిత్యజీవమును పోగొట్టుకుంటారు అని నమ్ముట వైపునకు మొగ్గుతారు.

తాను నిజంగా రక్షణలో ఉన్నాడా? లేదా? తను నిత్య జీవములో ప్రవేశిస్తాడా? లేదా? అని తిరిగి జన్మించిన ప్రతి విశ్వాసి ఏదో ఒక సమయాన సందేహపడుతూ వుంటాడు. ఆయనను వ్యక్తపరచుచు సృష్టిని ఏలుట కొరకై దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున మానవులను సృష్టించాడు. అయితే ఆ స్వరూపాన్ని ఆ ధన్యతను మానవుడు పోగొట్టుకున్నాడు. అపారమైన ప్రేమగల మన తండ్రియైన దేవుడు క్రీస్తులో మనము తిరిగి ఆ అధికారం ఏలుబడి పొందవలెనని సంకల్పించాడు. ఇదే ఆశ్చర్యకరమైన ప్రేమ అంటే. అయితే ఈ ఏలుబడికి అవసరమైన క్రీస్తు స్వరూపమును మనము పొందకుండా సాతానుడు మనలను అడ్డుకుంటున్నాడు.

# అపోస్తులుడైన బి.వి ఎబినెజరు



సరిగ్గా దీనికి ఒకవారం ముందుగా ఎబినెజరు కలలో దర్శన రూపంగా దేవుడు చూపించాడు. అదే విషయం ఇప్పుడు జరిగినది. మనుష్యులను చూస్తే పారిపోయే స్వభావం కలిగిన పాము మనుష్యుల మధ్యగా ప్రాకుకుంటూ సహో. ఎబినెజరు దగ్గరకు గబగబా వస్తుంది. అది చూసిన జనమంతా భయపడి ప్రక్కకు తప్పుకున్నారు. సహో. ఎబినెజరు దేవుని నామమున అక్కడ కూడియున్న తన అనుచరులకు ఆజ్ఞాపింపగా వారు దానిని చంపివేసిరి. చూశారా, సాతాను కుతంత్రము.

చాలా రోజుల నుండి నిద్రపట్టని రాత్రులు గడిపిన ఒక త్రాగుబోతును ఎబినెజరుగారి దగ్గరకు తీసుకొచ్చి నప్పుడు 'అయ్యా నాకు రాత్రులలో సరిగ్గా నిద్రపట్టదు. అందువల్ల నేను త్రాగుడు నేర్చుకున్నాను. అయినా సరిగ్గా నిద్రపోలేకపోతు న్నాను' అని చెప్పాడు. అప్పుడు ఎబినెజరుగారు అతని మీద చేతులుంచి త్రాగుడు అనే అపవిత్రాత్మను యేసునామములో గద్దించి విడుదల అనుగ్రహించెను. అప్పటి నుండి ఆ వ్యక్తికి త్రాగవలెననెడి కోరిక నశించి తృప్తిగా నిద్రపోవుచున్నాడు. దేవునికి స్తోత్రము.

గలతి. 6:7లో చెప్పబడినట్లు మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. క్షుద్రశక్తులను, మాంత్రిక శక్తులను కలిగియుండి జనాన్ని మోసంచేసి భయపెడుచున్న ఆ మాంత్రికుడు రక్తము కక్కుకొని ఆ రాత్రి చనిపోయెనని చెప్పిరి. తాను త్రవ్విన గోతిలో తానే పడి చనిపోయెను. చూశారా దేవుని కార్యం. క్షుద్రదేవతలను ఆశ్రయించి తాంత్రిక విద్యను కలిగిన మాంత్రికులు పరిశుద్ధాత్మశక్తి ముందు నిలులేక ఓడిపోయి పారిపోయిరి.

యేసుక్రీస్తు సేవలో ఎబినెజరుగారు గడిపిన గత 27 సం॥లు అనేక పర్యాయాలు ఆయనను హతమొందించాలని సాతానుడు అనేకమందిని ప్రేరేపించినాడు. కాని అన్ని పరిస్థితులలో నుండి కంటికి రెప్పలా కాపాడిన ప్రభువు ఆయనను తప్పించినాడు. అంతేకాదు అనేక రీతులుగా చీకటి శక్తులు తనమీద దాడిచేసినా విపత్కర పరిస్థితులను సృష్టించినా వాటన్నిటిలో నుండి తప్పించి విజయము చేకూర్చిన యేసు ప్రభువునకు వందనములు చెల్లించున్నాను. దేవుడు బయలు పరచిన సత్యమేమనగా లోకములో ఉన్నవానికంటే (సాతాను) ఎబినెజరులో జీవించుచున్న దేవుడు చాలా గొప్పవాడు. ఈ సత్యాన్ని చేతపట్టుకొని దుష్టుడైన సాతానును ఎదిరించి ఓడించగలిగాడు. అందునుబట్టి దేవుని నామానికి స్తోత్రము కలుగునుగాక. పైన చెప్పబడినవన్నియు ఎబినెజరు సేవా జీవితములో జరిగిన అనేకమైన సంఘటనలు. అన్ని పరిస్థి తులు కూడ దేవునికి మహిమ తెచ్చు విధంగా మార్చబడినవి. సాతానుడు మరియు దుష్టశక్తులు పూర్తిగా ఓడించబడినవి. అందునుబట్టి దేవుని నామానికి ఎనలేని మహిమ కలిగినది. అలాగే సిస్టర్ బి.పి. గ్రేస్ఎబినెజరుగారు కూడ అంతర్జాతీయ సువార్తికురాలిగా ఎదిగి స్వస్థతవరము కలిగిన ప్రసంగీకు రాలిగా పేరు గాంచినది. ఈ విధముగా వారు గొప్ప అంతర్జా తీయ సువార్తికులుగా ఎదిగినందున వారు దేవుని సువార్తను త్వరితగతిని ప్రపంచ నలుమూలలకు తీసికొని వెళ్లి చాటవలె నని ఆశ కలిగియుండిరి.

ఇమ్మానుయేలు చర్చి యొక్క సువార్త సేవాదళ సభ్యు లుగా మేమందరము అది దేవుడు మాకిచ్చిన అవకాశము, ఆధిక్యము అని తలంచి ఎబినెజరుగారి సేవా పరిచర్యలో పాలిభాగస్తులముగా వుండి సువార్త సేవా దండయాత్రలను జయకరముగా నిర్వర్తించుచున్నాము. పరిశుద్ధాత్మ దేవుడు మాకు నిర్ధారణ అనుగ్రహించినాడు. ఎట్లనగా అపొస్తలుల కార్యములను ఎబినెజరుగారి ద్వారా ఆయనసేవలో చూచి మేమందరమును దేవునిలో ఎదుగుటకు ఇది దేవుడు మాకిచ్చిన చక్కని అవకాశమని తలంచితిమి.

అపొస్తులుడైన బి.వి.ఎబినెజరుగారిని దేవుడు రక్షించు కొని దేవుని చేతిలో ఉండగలిగిన ఒక బలమైన సాధనముగా చేసికొని పరిశుద్ధాత్మ అభిషేకము పొంది నశించుచున్న వేలకొలది ఆత్మలను సాతాను చెరనుండి విడిపించి రక్షించు టకు దేవుడు వాడుకొనుచున్న బలమైన దేవుని బిడ్డ. కుల, మత,జాతి వివక్షత లేకుండా అందరికి సువార్త బోధించి, బలపరచి యేసుక్రీస్తు ప్రత్యక్షతను అపేక్షించుచు ఆయన రెండవ రాకడలో ఆయనను కలసికొనగలుగునట్లు ప్రతి ఒక్కరినీ సిద్ధపరుస్తూ మేల్కొలిపిన దేవుని బిడ్డ.

ప్రియ చదువరీ నీవు కూడ ఈ సాక్ష్యము ద్వారా ఉత్తేజ పరచబడి ఉజ్జీవింపబడిన యెడల ఈ క్రింద ఇవ్వబడిన అడ్రసు ద్వారా మమ్మును సంప్రదించవచ్చును.

అడ్రసు : అపొ.బి.వి.ఎబినెజరు, పోస్ట్‌బాక్స్ నెం. 337, జనరల్ పోస్ట్ ఆఫీస్, హైదరాబాద్ – 500001, ఆంధ్రప్రదేశ్.

(సమాప్తం)

# బ్రదర్ భక్తసింగ్

ఆ విధంగా దాదాపు 25 సంవత్సరాలు చదివిన తరువాత అతడి స్నేహితులు అతని దగ్గరకు వచ్చి 'నువ్వు ఇప్పటికి గొప్ప శాస్త్రవేత్తవై వుండవచ్చు. దయచేసి నువ్వు నేర్చుకొన్న దాన్ని మాకు చెప్పు' అని అడిగారు. అప్పుడతడు 'నాకేమి తెలియదని గ్రహించాను. ఇంతకు ముందు నాకు అంతా తెలుసని భ్రమపడ్డాను. అయితే ఇప్పుడు నేను బుద్ధి హీనుడనని తెలిసికొన్నాను' అని జవాబిచ్చాడు. కాబట్టి ఎవరైనా దేవుని వాక్యాల్ని అనేక సంవత్సరాల నుండి చదవడం కాదు. కాని దానిలో వున్న సత్యాన్ని సంపూర్ణంగా గ్రహించాలని బ్రదర్ తెలిపేవాడు. ఇటువంటి దైవ మార్గాల్ని ఎన్నో బోధించి ఆత్మీయ క్షేమం కోసం బ్రదర్ భక్తసింగ్ పాటుబడ్డాడు.

బ్రదర్ భక్తసింగ్‌కు ప్రేమించటం తెలుసు. దారి తప్పిన వారికై ప్రార్థించడం తెలుసు. దైవదృష్టితో ఆలోచించటం ఆయనకు అలవాటు. ఒకసారి ఒక సహోదరుడు గర్వించి బ్రదర్‌ని దూషించి కోప్పడి అన్నం తినలేదు. అప్పుడు సహోదరుడు అతడి దగ్గరకు వెళ్ళి 'బ్రదర్ నాపై కోపపడితే కోప్పడ్డావు కాని నీ కడుపుపై కోపపడవద్దు. దయచేసి వచ్చి భోజనము చేయండి' అని ప్రేమపూర్వకముగా ఆహ్వానిం చాడు. తరువాత కొన్ని దినాల్లో ఆ సహోదరుడు తన తప్పును తెలిసికొని వచ్చి బ్రదర్‌ని క్షమాపణ కోరాడు. సహోదరుడి ప్రేమకు తగ్గింపు జీవితానికి ఇదొక నిదర్శనం. బ్రదర్ తప్పు చేసిన వారి కోసం ప్రార్థించేవాడు. తన ప్రార్థనకు జవాబుగా వాళ్లల్లో పశ్చాత్తాపం కలిగేది. దానివల్ల ప్రభువు ఎంతగానో మహిమ పొందేవాడు. ఇక డబ్బు విషయానికి వస్తే సహోదరుడు భక్తసింగ్ బిక్షగాడు కాదు. తన మోకాళ్ళ జీవితమే తన అక్కర్లని తీర్చింది. తనకు కావలసిన ధనాన్ని యేసుప్రభువు ఇస్తాడని విశ్వసించిన అపొస్తలుడు. చందాల కొరకు చెయ్యి చాపడు. దేశవిదేశాలకు పరుగెత్తడు. డబ్బు అవసరమని ప్రకటించడు. దైవప్రేరణచే విశ్వాసులు సమర్పించిన కానుకల్ని అవసరాలకి వాడతాడు. బ్రదర్ ఒక పద్ధతి ప్రకారం పరిచర్య చేసేవాడే కాని ధనాశకు లొంగి దేవునికి అవమానం కలిగించే పరిచర్యను చేయలేదు. ఒకసారి ఫ్రాన్సులో ఒక ఆదివారం వాళ్లకి వచ్చిన చందా డబ్బంతా మూటకట్టి ఇండియాకు తీసుకెళ్ళమని సహోదరుడిని అడిగారు. అయితే ఇండియాలో తన ప్రతి అక్కరని దేవుడు తీరుస్తాడని చెప్పి డబ్బును తీసికోలేదు. బ్రదర్ యేసుప్రభువునే ఆరాధించాడే కాని డబ్బును ఆరాధింపలేదు.

ఒకసారి ఒక విదేశీయుడు ఇండియాకు వస్తున్నట్లు అనేక క్రైస్తవ సంఘనాయకులు తెలిసికొని అతన్ని ఆహ్వానిస్తూ ఉత్తరాలు రాశారు. ఇండియా క్రైస్తవులు కేవలం డబ్బు కోసమే ఎదురు చూస్తారు కాని సేవ చేయడానికి ఆశ చూపరని, డబ్బే వాళ్లకి ప్రధానమని ఆ విదేశీయుడు భావించాడు. చివరకు అనుకున్నట్లు అతడు ఇండియాకు వచ్చాడు. అనేక సంఘనాయకులు అతన్ని కలిసి వాళ్ల సంఘాలకు ఆహ్వానించారు. అయితే బ్రదర్ భక్తసింగ్ తన సంఘానికి రావద్దని ఉత్తరం రాశాడు. కాని బ్రదర్ భక్తసింగ్ సేవ అందరి లాంటిది కాదని తెలిసికొని సహోదరుడు వద్దన్నప్పటికీ వచ్చి బ్రదర్‌ని కలిశాడు. అయితే బ్రదర్ అతనితో ఎక్కువగా మాట్లాడకుండ ప్రార్థనచేసి పంపించాడు. ఈ సంఘటన లన్నింటిని మనం గమనిస్తే బ్రదర్‌కి దైవచింతన తప్ప వేరొక దానిపై దృష్టి లేదని తెలుస్తుంది.

సంఘంలో దేవుని భయం ఉండాలని ప్రబోధించే వాడు. విశ్వాసులు ఎవరైనప్పటికీ చీకట్లో ఉండకూడదని హెచ్చరించే వాడు. చీకట్లో మాట్లాడేవాళ్లు చీకటి సంబంధులని తీవ్రంగా చెప్పేవాడు. ప్రార్థనా కూడికలు జరిగేటప్పుడు ఎవరూ లేచి అటు ఇటు తిరక్కూడదని మందలించేవాడు. తాను ఏ విధంగా ప్రవర్తిస్తాడో అదేవిధంగా అందరు విశ్వాసులు ఉండాలని నేర్పించాడు. బ్రదర్ ఉపవాస ప్రార్థనల్లోకాని, రాత్రి ప్రార్థనల్లో కాని మధ్యలో లేచిపోడు. మోకాళ్ళ మీదనే చివరి వరకు వుంటాడు. దేవుని జవాబును, ప్రేమామృతాన్ని సంపూర్ణంగా రుచింపందే మోకాళ్లపై నుండి లేవడు. ఒకసారి ఒక అమెరికా మిషనరీ బ్రదర్‌ని కలిసి ఒక ఫోటోను తీసికొని వెళ్ళాడు. తరువాత అతడు అమెరికాకు వెళ్లి బ్రదర్ భక్తసింగ్ డబ్బు తీసికొని సేవచేస్తున్నట్లు ఆ ఫోటోను చూపించి దుష్ప్రచారం చేశాడు. అయితే కొన్ని రోజుల్లోనే ఆ మిషనరీ చెప్పింది వాస్తవం కాదని తెలిసికొని ఆ దేశీయులే అతన్ని మందలిం చారు. ఆ దుష్ప్రచారం చేసిన వ్యక్తి గొప్ప ధనాశాపరుడు. సాక్ష్యంలేనివాడు. బ్రదర్ భక్తసింగ్‌కు తన జీవితయాత్రలో ఎన్నో అవమానాలు, నిందలు ఎదురైనా దేవుని వైపు చూచి తన పరుగును సాగించాడు.

సీరియల్

# మహా యజ్ఞమ్

3

**2. యేసు కల్మషం లేనివాడు :**

ఎ. 'ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని' ఇవి అధిపతి పొంతు పిలాతు మాటలు (మత్తయి 27).

బి. 'నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితిని' ఇస్కరియోతు యూదా పలుకులు (మత్తయి 27:4).

సి. 'ఈయన నిజముగా నీతిమంతుడై యుండెను'. ఇవి శతాధిపతి మాటలు (లూకా 23:47).

డి. 'నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే'. ఇవి మరో శతాధిపతి మాటలు (మార్కు 15:39).

ఇ. 'యేసు దేవుని కుమారుడే' దయ్యాలు పట్టిన వాని సాక్ష్యము.

ఎఫ్. 'ఇదిగో దేవుని కుమారుడా! నీతో మాకేమి పని?' అని గదరేనీ దేశంలో ఇరువురు దయ్యము పట్టిన వాళ్లు వేసిన కేకలు ఇవి (మత్తయి 8:28,29).

**దేవుని కుమారుడైన ఈ యేసే :**

మహాయజ్ఞ బల్యర్పణగా ఆయన పవిత్ర రక్త ప్రోక్షణ ద్వారా, పాప ప్రాయశ్చిత్తం గావించాడు. అంటే దేవుడు కుమారుడై, పాప ప్రాయశ్చిత్త మార్గమై, విశ్వాసులతో నిరంతరం, నివసించే పవిత్రాత్మయై త్రియేక దైవమను నామ ధారుడై, తన రక్షణ ప్రణాళికను పరిపూర్ణం చేసుకున్నాడు. క్లుప్తంగా చెప్పాలంటే దేవుడే తండ్రి, దేవుడే కుమారుడు, దేవుడే పవిత్రాత్ముడు (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ). ఈ త్రైమూర్తీ ప్రసన్నుడే త్రియేక దేవుడు. ఆంగ్లములో 'ట్రినిటి' అంటారు.

హైందవ ధర్మానుసారంగా మహా బ్రహ్మ, మహా విష్ణు, మహా శివుడు – త్రిమూర్తులని పిలువబడుచున్నారు. ముగ్గురూ వేరు వేరు దైవాలు. వీరు త్రియేక దేవుడు కాజాలరు. బ్రహ్మ సృష్టికర్తయని, మహావిష్ణు ధర్మస్థాపకుడని, మహా శివుడు లయం చేసే దైవమని అంటే సృష్టి, స్థితి, లయకారకులని పేరు పొందారు. యుగానుగుణంగా వెలసిన దైవాలని ఇతి వృత్తం వుంది. ఈ ముగ్గురికీ దేవతలు, ఉపదేవతలు, మాతలు, ఉపమాతలు, సతులు, సంతానాలు అంటూ ముక్కోటి దేవతలుగా విస్తరించారు. ఎవరికి నచ్చిన దేవతల్ని వారు పూజించుకోవచ్చు. ఎవరికి వచ్చిన మంత్రం వారు వల్లించు కోవచ్చు. ఈ దేవతా సమూహానికి ఒక్కొక్క రూపకల్పన ఏర్పరచబడింది. అంటే వివిధ దేవతలు వివిధ రూపాల్లో వుంటారు. ఒక రూపానికి, మరోక రూపానికి సంబంధమే వుండదు. ఒకదానికొకటి విభిన్న రూపాలే.

**త్రియేక దేవుని విషయంలో :**

ఆయన ఏకైక దైవం. నిరాకారుడు, నిర్మలుడు, నిత్యానందుడు, నిజదేవుడు, సత్యమైనవాడు, నిత్యమైన జీవము గలవాడు, నిఖిల నిర్మాత, మనుజావతారుడు, మానవాతీతుడు, మహిమోన్నతుడు, మహాదేవుడు, అమర ప్రసన్నుడు, పరమాత్ముడు, ప్రజాప్రభువు, పరమగురువు, మృత్యుంజయుడు, స్వయం సంభవుడు, మనిషిగా జన్మించి మానవదోషాన్ని తొలగించి, మంచి మార్గాన్ని వెలయించి మహా సంస్కృతిని సంస్థాపించి పవిత్రాత్ముడుగా వెలసి ఉన్నాడు. సంక్షిప్తంగా తండ్రియైన దేవుడు, ఆయనే, – కుమారుడైన యేసు – ఆయనే, పవిత్రాత్ముడైన ఆత్మదేవుడు, ఆయనే. సకల సృజనానికే ఏకైక సర్వేశుడు శ్రీ యేసు నాథుడే.

'ఓం' లేదా 'ఓంకారం' ఒక ప్రణవనాదం అని మనందరికి తెలిసిన విషయమే. విడమరిచ అర్ధం చెప్తే 'ఓం' అంటే 'ఓ దైవమా' అని అర్ధం. ఈ ఓంకారంలో మూడు వర్ణాలున్నాయి. అవి అ+ఉ+మ్ = ఓం

అ = అనంత విశ్వం, (తండ్రియైన దైవం)

ఉ = తైజసం (కుమారుడు)

మ = ప్రజ్ఞం (పవిత్రాత్ముడు) కాబట్టి ఓంకారనాదంలో, తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పవిత్రాత్ముడైన దేవుడు అనగా త్రిత్వమైన దేవుడుగా అమరియున్నాడు. ఆయనే త్రియేక దేవుడు. మన దైహిక అమరిక నుండి, శరీరాన్ని ఆత్మను, ప్రాణాన్ని విడగొట్టలేము. సూర్యునిలోని వెలుతురు, వేడిమి శక్తిని, వేర్వేరుగా చూపలేము. అలాగే త్రిత్వమైయున్న దేవుని విడదీసి ముగ్గురూ వేర్వేరు దేవుళ్ళని తెలుపలేము, తెలుపకూడదు. దేవుడు ఒక్కడే. ఆయనే త్రియేక దేవుడు. మానవలోకంలో సంచరించి, రక్షణ కార్యాన్ని సంపూర్ణం చేసిన ప్రభువైన యేసుక్రీస్తే ఆ త్రియేక దేవుడు.

గాయత్రి మంత్రంలో, అభివర్ణితమైన దివ్యగుణాభి ధాముడు, అనామకుడు కాదుగాని దైవనామాంకితుడైన యేసుక్రీస్తే అని బైబిల్ గ్రంథం ద్వారా సువిదితమౌతోంది. బైబిల్ తెల్పిన దైవ లక్షణాలు.

1. యేసు అవతారమూర్తి
2. యేసు ఏకైక దైవ కుమారుడు
3. యేసు సర్వశక్తిగల నిత్యుడగు దేవుడు
4. యేసు పరమ పవిత్రుడు

5. యేసే మార్గము, సత్యము, జీవము

6. యేసు బేత్లెహేము అనే చిన్న గ్రామంలోని, ఒక పశువుల పాకలో కన్యక మరియకు, పవిత్ర దైవ కుమారుదుగా జన్మించాడు.

7. యేసు వలననే మనందరికీ మోక్షప్రాప్తి ఉంటుంది. ఈ సత్యాన్ని 'యేసు నామముననే మనం మోక్షం పొంద వలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులకీయబడిన మరి ఏ నామము ద్వారానైనను రక్షణ పొందలేము' అని అపో. కార్య. 4:12 తెలుపుతుంది.

యేసు అనగా రక్షకుడు అని అర్థం. క్రీస్తు అనగా అభిషిక్తుడు (అభిషేకింపబడినవాడు).

అభిషేకింపబడినవాడు – దీనికి రెండు ప్రధానమైన అర్థాలున్నాయి.

1. దేవుని పవిత్రాత్మచే అభిషేకింపబడినవాడు
2. రాజాధిరాజైన దేవదేవుని కుమారుడు

**యువరాజు యేసు:** క్రీస్తుగా ఆత్మతో అభిషేకింపబడినాడు. పవిత్రాత్ముడే క్రీస్తుకు రాజమకుటం. మానవ మర్యాద మేరకు క్రీస్తు సువర్ణ మకుటధారి కాదు. కాని దైవాత్మ కిరీటాన్ని ధరించి రాజాధిరాజుగా సుప్రసిద్ధుడయ్యాడు. క్లుప్తంగా చెబితే, క్రీస్తు రాజ్యాభిషిక్తుడు. భూలోక రాజ్యం కాదుగాని, దేవరాజ్యా ధినేతగా అభిషిక్తుడు. రక్షకుడు, అభిషిక్తుడు అనే నామాంతరా లను దేవుడే తన కుమారునికి అనుగ్రహించాడు. ఈ యేసుక్రీస్తు నామం ద్వారానే విశ్వాసులందరికీ రక్షణ సంప్రాప్త మౌతుంది. పరమ తండ్రియైన దేవుని యొద్దకు క్రీస్తు ద్వారానే చేరగలుగుతారు. ఈ సందర్భంలో యేసుక్రీస్తు స్వయంగా పలికిన మాటలు, 'సమస్తాన్ని నా తండ్రి నా చేతికి అప్పగిం చాడు. కుమారుని ఎరిగిన వాడు, తండ్రి మాత్రమే. కుమా రుడు ఉద్దేశించిన వారు మాత్రమే తండ్రిని ఎరుగగలరు. మార్గం, సత్యం, జీవం అయిన నా ద్వారానే తప్ప, ఎవడును తండ్రి యొద్దకు రాజాలడు. నన్ను తెలిసికొనిన వారే నా తండ్రిని తెలుసు కుంటారు (బైబిల్ గ్రంథం). కాబట్టి దైవ సన్నిధానం చేరుకోవాలనుకున్న వారెవరైనా సరే, యేసే యేకైక మార్గం అని తెలుసుకొని, ఆ మార్గంలో ప్రయాణం చేయాలి. ఆ మార్గమే 'రక్షణ మార్గం'. మహా దేవుడు మహిమలోకంలో ఆచరించిన ఆదర్శప్రాయమైన మహాయజ్ఞమ్‌లో యేసుక్రీస్తు యజ్ఞార్పణగా పాల్గొని, ఈ రక్షణ మార్గాన్ని సంస్థాపించాడు.

**శ్లోకం : 'ప్రజాపతిర్దేవేభ్య ఆత్మానాం**
**యజ్ఞమ్ క్రత్వా ప్రాయచ్ఛత్'**
**'తాండ్య మహా బ్రాహ్మణ' –**

భావం : 'ఆత్మీయార్పణం సాగించి, ప్రజాపతియైన పరమా త్ముడు, ఆయననే అందరికోసం అర్పించుకున్నాడు. ఈ మహాయజ్ఞ సంభవ వివరణం అవలోకిద్దాం'.

ఒక యజ్ఞంలో తనను తానే అర్పించుకున్న వారెవరో?

ఋగ్వేదంలో, పురుషసూక్త అనే అధ్యాయం, 'ప్రజాపతి, ఆయన అర్పణం విషయంలో దైవి, మనుష్య అంశాలను వివరిస్తుంది. పురుష/ప్రజాపతి – వేర్వేరు కాదు. రెండు పదాలు ఒక్కరినే తెల్పేవి. ప్రజాపతియే పురుషా అని, 'పురుష' అంటే 'నరుడు' అని, నరుడంటే సాధారణ మానవుడు కాదని వివరింపబడింది. కఠోపనిషత్‌లో పురుషుని మహత్త్వం స్పష్టంగా వుంది. 'సమస్తములో పురుషుడే మహత్తుడు. పురుషుని కంటే మహత్త్వమైనదేమీ లేదు. పురుషుడే ఆద్యంతం. ఆయనే మహోన్నత గమ్యం'.

**శ్లోకం : 'అవ్యాక్తాత్ పురుషా పరా**
**పురుషాన్నపరమ్ కిన్‌సిత్సా కాస్థ**
**సా పరాగతి' – కఠోపనిషత్**

ఇలా సర్వన్నత పురుష, రూపాతీతుడు. ఆయనను తెలుకున్నవాడు, స్వేచ్ఛాజీవియై, అమరత్వం అందు కుంటాడు అని తెలుపుతుంది. ఇంకా,

(అవ్యాక్తాతు పరాః పురుషోః యజ్ఞాత్వ ముఖ్యతే, జంతు రామ్రతత్వం కాగచ్ఛాతి)

భూమి ఉనికికి పుర్వమే ఆచరింపబడిన మహా యజ్ఞంలో అర్చనగా ఉపయుక్తమైన ధీపురుషుడే ఋగ్వేదంలోని పురుష సూక్తం యొక్క ప్రధానాంశం ఇదే. మన రక్షణ నిమిత్తం, 'పురుష'ను గురించి తెలుసుకోవడమే నిత్యజీవానికి ఏకైక మార్గం, అని స్వేతాస్వాత్రోపనిషత్ వక్కాణిస్తుంది. నిత్య జీవంలో ప్రవేశించడానికి మరో మార్గం లేదని ఉద్ఘాటిస్తుంది. (నాన్యాః పంతావైద్యతే – ఆయనాయ) ఇండియన్ మిత్ అంతటిలో యజ్ఞాదులు, వైదికి సిద్ధాంతానికి కట్టుబడి వున్నాయి. ఆత్మ/బ్రహ్మ ఉపనిషత్ అంశాలై వున్నాయి. 'పురుష/ప్రజాపతి, మిత్ యొక్క పరిహారార్థమైన యేసు అవతారాం శానికి సమమైనదిగా వైదిక వాఙ్మయ యజ్ఞ సిద్ధాంతం ప్రకారమే క్రైస్తవ విశ్వాసం మేరకు క్రీస్తు సిలువ మరణం మహాయజ్ఞంగా పరిగణింపబడింది. వైదిక వాఙ్మయంలోను ఋజువు చేయబడింది. సర్వసృష్టిలో క్రీస్తుగాక మరెవ్వరూ దైవయజ్ఞంలో పాల్గొనలేదు. క్రీస్తే ప్రజాపతి, క్రీస్తే పురుషుడు, క్రీస్తే పురుషోత్తముడు, క్రీస్తే మహాయజ్ఞార్చితుడు.

# మదర్ తెరీసా

మదర్ తెరీసా గురించి తెలుసుకునేటప్పుడు ఆమె జీవించిన కాలము గుర్తుంచుకోవాలి. ఆమె 1910 ఆగష్టు26న పుట్టి 1929 జనవరి 6న కలకత్తా చేరింది. ఇండియాలో స్వాతంత్ర్య ఉద్యమం అపుడే ఉధృతమైంది. రెండవ ప్రపంచ యుద్ధము వలన వివిధ దేశాలలో చోటు చేసుకున్న సంఘటనలు ఆమె జీవితములో కొన్ని ఘట్టాలుగా ఉన్నాయి గనుక వాటిని కూడ మనము తెలుసుకుందాము. ప్రతివ్యక్తి జీవితము ఒక గొప్ప చరిత్ర. ప్రతివ్యక్తి పట్ల మన ప్రభువైన యేసుక్రీస్తుకు ఓ ప్రణాళిక వుంది. వారి వారి మనోచిత్తమును బట్టి వారి జీవితాలు మలచబడి ఆఖరుకు ప్రభువు ప్రణాళిక నెరవేరు తుంది. మనము ఆయన చేతిలో ఎటువంటి పాత్రగా వాడబడ్డామనేది మనకు తెలుస్తుంది కదా!

1937 మే 24న సిస్టర్ తెరీసా డార్జిలింగ్‌లో తన ఆఖరు వాగ్దానాలు చేసింది. పేదరికం, పరిశుద్ధత, విధేయత – ఈ మూడు వాగ్దానాలలో తన శరీరం, మనసు, ఆత్మ దేవునికే అర్పితమైనవి. అందరి ఎదుట దేవుని సమక్షంలో మనస్ఫూర్తిగా ఒప్పుకుంది. ఈనాటి నుండి సిస్టర్ తెరీసా 'మదర్ తెరీసా' అయ్యారు. ఆమె టీచరుగా పనిచేస్తున్న హైస్కూలుకు ప్రిన్సి పాల్‌గా నియమించబడినారు. కాని ఆమె హృదయం కదు నిరుపేదల సేవకై కొట్టుకుంటూనే వుంది. ప్రతిసారి రిట్రీటుకు వెళ్ళేటప్పుడు తన హృదయంలో బాధపడుతూ వుండేది. ఆమె ఇప్పుడు చేస్తున్న సేవ పేద పిల్లలకు చేస్తుందిగాని కడుబీదలైన పెద్దవారి సంగతేమిటి? అప్పుడప్పుడు కలకత్తాలోని మురికి వాడల గుండా వెళుతుంటే వీధులలో పేదవారు, నిర్భాగ్యులు కొల్లలుగా కన్పించేవారు. ఆమె వారి వద్దకు చేరలేకపోతుంది. అయితే తను వాగ్ధానము చేసినపుడు లొరిటో సిస్టర్స్ రూల్సు ప్రకారం నాలుగు గోడల మధ్యనే వారి సేవా కార్యక్రమము కొనసాగించాలని, అది వారి విధేయతకు ముఖ్యమైనది. కాని పేదవారిని దర్శించేందుకు ఆదివారము అనుమతి పొందింది. అయినా తన గుండెల్లో బాధ. ఏమీ చేయలేకపోతున్నానని తలంచు కుంటూ వుండేది.

అదే సమయంలో తన తల్లి దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. "నా ప్రియమైన కుమార్తెకు, నీవు ఇండియా దేశానికి వెళ్లింది పేదల సేవ కొరకని మర్చిపోవద్దు. నీవు చిన్నతనంలో నాతో వచ్చినప్పుడు ఎంతోమంది గాయాల్ని మాన్పుట చూశావు. కొందరు ఏకాకిగా ఈ ప్రపంచంలో వున్నప్పుడు మనము ఆదుకున్నాము. వారి బాధ వారి కురుపులు గురించో, శరీరబాధలు గురించో కాదుగాని, ఒంటరినై వున్నానని, ఎవరూ తోడు లేరనే అభాగ్యస్థితిలోనే ఎక్కువగా బాధపడేవారు. వారి కుటుంబంలో వారికి ఆదరణ కొరతగా వున్నదని బాధపడే వారు. వారిని ఆదరించుటలో వారికి, మనకు ఎంతో తృప్తి కలిగేది". ఈ ఉత్తరం చదివి ఎంతో దూరంలో వున్న తల్లికి తన సంశయం అర్థమైనట్లుందని అనుకుంది. వీటన్నిటికి మూలం ప్రేమ. పేదవారికి కావల్సింది ప్రేమ. వారికి చేసే సేవలో ప్రేమ నిరూపించబడుతుంది. ప్రేమ ప్రేమనే కోరు కుంటుంది. మదర్ తెరీసా తన జీవితములో క్రొత్త ఎత్తులకు ఎదుగుతుంటే–పేద వారికి దూరమవుతున్నానని హృద యంలో నొచ్చుకుంటుండేది. ఆ బాధకు పరిష్కారం ప్రభువైన యేసే. ఒకరోజు చూపిస్తాడనే నిరీక్షణలో కాలం గడుపుతూ వుంది.

1939లో ఇటలీ ఆల్బేనియాను ఆక్రమించింది. మదర్ తెరీసా అన్న లాజర్ ఓడిపోయిన ఆల్బేనియా ఆర్మీ ఆఫీసర్. ఆయన ఇటలీ దేశస్థురాలిని పెండ్లి చేసుకున్నాడు. గనుక యుద్ధం తరువాత ఇటలీకి చేరుకోగలిగాడు. 1940లో జర్మనీ, ఇటలీ, జపాన్‌లు ఒక్కటైనాయి. డిసెంబరు 7, 1941 తేదీన జపాన్ వాళ్లు అమెరికా పెర్ల్‌హార్బర్‌పై బాంబుల వర్షం కురిపించారు. ఏప్రిల్ 6, 1942న జపాన్ మద్రాసుపై బాంబు వేసింది. మహాత్మాగాంధీ కావాలన్నా, వద్దన్నా ఇండియా రెండవ ప్రపంచయుద్ధంలో భాగమయ్యింది.

బెంగాల్ ప్రావిన్స్‌లో వరి విస్తారంగా పండుతుంది. యుద్ధం మొదలైన దగ్గర్నుండి వేలకొలది పడవల్లో బియ్యాన్ని నగరాలకు తరలిస్తున్నారు. యుద్ధ సమయంలో ఆహార పదార్థాలు సమృద్ధిగా నిలువ చేసుకొనుటకు బ్రిటీషు వారు చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల వలన 1943లో బెంగాల్ ప్రజలు ఆహార కొదువ ఏర్పడి కరువు కోరల్లో చిక్కుకొని ఆకలి బాధతో ఎంతోమంది చనిపోయారు. తల్లి రొమ్ములోని పాలు ఇంకిపోయి బిడ్డలు చనిపోయే పరిస్థితికి చేరుకున్నారు. ఈ విధంగా చనిపోయిన వారి సంఖ్య ఇరవై లక్షలంటే ఆశ్చర్యంగా వుందా? కాని దేవునికి తెలుసు ఎంతమంది

ఖచ్చితంగా చనిపోయారో. భారత ప్రజలు చచ్చినా బ్రతికినా పట్టింపులేదన్న బ్రిటీషు ప్రభుత్వ వైఖరికి మదర్ తెరీసా బాధపడిందిగాని వారిని ఎదిరించే శక్తి ఆమెకు లేకపోయింది. రోమా సామ్రాజ్యంలోని పాప భూయిష్టమైన నాయకులను సెయింట్ పాల్ ఎదిరించాడు గదా అని జ్ఞాపకం చేసుకుంది. అదే సమయంలో కొందరు భారతీయులు జపాన్ సైన్యంతో చేతులు కలిపారు. వారి ఉద్దేశ్యమేమంటే, ఆసియా ఖండం ఆసియా వాసులకే అనే నినాదం. 1944లో జపాన్ ఇండియాను ఆక్రమించుకునే ప్రయత్నం చేసింది ఇంఫాల్ నగరాన్ని స్వాధీనం చేసుకుని ముందుకు సాగుతుంది. అప్పుడు మదర్ తెరీసా ఏమని పిలుపునిచ్చిందంటే వర్షాలు పడాలని అందరూ ప్రార్ధన చేయండి. ఈ మారణకాండ ఆగాలంటే వర్షాలు వస్తేనే వీలవుతుందని చెప్పింది. వారి ప్రార్ధనలు ఫలించి పెద్ద వర్షాలు రావడంతో జపాన్ సైన్యాన్ని వెనక్కు తరమగలిగారు.

ఈ యుద్ధంలో పరిస్థితులకు బ్రిటీషు సైన్యం నెమ్మదిగా సిలోను గుండా వారి దేశానికి పోవడానికి ప్రారంభించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటీషువారు అంగీకరించారు. స్వతంత్ర భారతదేశం ఏ విధంగా వుండాలి, ఎన్ని రాష్ట్రాలుగా వుండాలి అనే విషయాలు మహాత్మాగాంధీ, ఎమ్.ఏ. జిన్నాతో చర్చలు మొదలుపెట్టారు. భారతదేశం ఒకేదేశంగా వుండాలని గాంధీగారు ప్రతిపాదించారు. అందుకు జిన్నా వ్యతిరేకించారు. 1945 జూలైలో బ్రిటన్ ఎన్నికల్లో విన్‌స్టన్ చర్చిల్ ఓడిపోయారు. ఆయన ఓడిపోవడం ఇండియా స్వాతంత్ర్యానికి వున్న పెద్ద అవరోధం తొలగిపోయింది. క్లెమెంట్ అట్లీ బ్రిటన్ ప్రధానమంత్రి అయ్యారు. 1945 సెప్టెంబరులో ఇండియా స్వాతంత్ర్యాన్ని ఒప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే హిందూ, ముస్లీం మతాల మధ్య చిచ్చురేగింది. అగ్ని దావాలనంలాగా కలకత్తా అంతా పాకిపోయింది. వీధుల్లో రక్తం మడుగులై పారింది. మహాత్మాగాంధీ శాంతి నెలకొల్పాలని ప్రయత్నించినా ఏ మాత్రం వినేట్లు లేరు. నగరమంతా బ్రిటీషు సైనికులతో నిండిపోయింది. నిత్యావసర ఆహార సరుకుల సరఫరా నిలిచిపోయింది. 300 మంది పిల్లలకు భోజనం ఎలా పెట్టాలి అని మదర్ తెరీసా ప్రార్ధన చేయటం మొదలుపెట్టింది. ఆమెకు జవాబు దొరికినట్లుగా వెంటనే లేచి వీధుల్లోకి వెళ్లింది. ఎందరో వారిస్తున్నా వినకుండా సైనికులు వెళుతున్న వాహనాలకు అడ్డంగా నిలబడి తన పిల్లలు 300 మంది ఆకలితో మరణిస్తారని వారికి చెప్పింది. ఓ సైనికాధికారి ఆమెకు వెంటనే కొన్ని ట్రక్కుల బియ్యాన్ని, పప్పు ధాన్యాల్ని లారీతో హాస్టల్‌కు పంపాడు. మదర్ తెరీసా వెంటనే దేవునికి కృతజ్ఞతలు చెల్లించింది. ఎలాంటి పరిస్థితులలోనైనా యేసుప్రభువుపై అధారపడితే కొదవ వుండదు అనేది నిరూపించబడింది.

సాతానుకు సమయం చిక్కింది. ఎందరినో ప్రేరేపించి నరహంతకులుగా మార్చింది. ఏ విధమైన అల్లరి లేకున్నా హత్యలు మాత్రము నిశ్శబ్దంగా జరుగుతూనే వున్నాయి. కిరోసిన్‌తో తయారైన బాంబులు వేయడంతో గుడిసెలన్నీ కాలిపోయి ఎందరో మరణించారు. ఈ మారణకాండ ఐదురోజులు సాగింది. వేలకువేల ప్రజలు చనిపోయారు. కొందరైతే తమ వారిని కాపాడుకునే క్రమంలో చనిపోయారు. ఇలా జరిగిన నెల రోజులకు 1946 సెప్టెంబరు 10న మదర్ తెరిసా తన సంవత్సరాంత రిట్రీటు కొరకు డార్జిలింగ్ వెళ్లుటకు రైలు ప్రయాణానికి సిద్ధమైంది. ఇన్ని గొడవలు కలకత్తాలో జరుగుతుంటే మదర్ తెరీసా తాపీగా రిట్రీట్‌కని డార్జిలింగ్ బయలుదేరింది గదా అని కొందరు ఆమెను ప్రశ్నించారు. కాని ఆమె విధేయతను నేర్చుకున్న సెయింట్ ఇగ్నీషియస్ లయోలాగారి ఆత్మీయ వ్యాయామాలు వాళ్ళకు తెలియవు గదా. శారీరకంగా మన శరీరానికి కావలసిన ఆహారం, వ్యాయామం ఎలాగో, అంతరంగంలోని ఆత్మను బలపరచటానికి సంవత్సరాంత రిట్రీటు ఎంతో అవసరం.

ఆమె రైలులో ఎక్కి వెళ్తూ చుట్టూ వున్న పొలాల గుండా రైలు కూతపెట్టి పెద్దశబ్దంతో దూసుకుపోతూ వున్న సమయాన ఒక్కసారిగా మరో పెద్దశబ్దం ఆమెకు వినబడింది. పేదవారి దగ్గరకు వెళ్ళు, కాన్వెంటును విడిచిపెట్టు, నిరుపేద ప్రజలతో నివసించు. అది దేవుని స్వరమేనని మదర్ తెరీసా గుర్తించింది. ఏ మాత్రం అనుమాన పడలేదు. దేవుని పిలుపు కాన్వెంట్‌ని వదలి వెళ్లమని పేదలతో నివసించమని. కాని తను చేసిన వాగ్దానము కాన్వెంట్‌లోనే వుండి సేవ చేస్తానని. ప్రభువు చెప్పిన విధంగా బయట పేదలతో వుండాలంటే ఎలా వీలవుతుంది. ఈ విషయాలన్నిటిని తన రిట్రీటు సమయంలో ధ్యానంలో వుంటూ ప్రార్ధనచేసి ప్రభువు యొక్క జవాబు కోరింది. ఆమెకు అప్పుడు 36 సం॥లు. 17 సం॥లుగా రిట్రీటుకు వెళుతుంది. ప్రతి సంవత్సరం సెయింట్ ఇగ్నీషియస్ లయోలగారు నియమించిన ఆధ్యాత్మిక అభ్యాసాలు. మొదటిగా ఆమె యొక్క పాపాల్ని ఒప్పుకొని, దేవుని క్షమాపణ వేడుకోవడం. క్రీస్తు ప్రభువు ఈ లోకంలో గొప్ప శక్తిమంతుడై పునరుత్థానశక్తితో వున్నాడనే సత్యంపై ధ్యానించుట.

పెద్ద కథ

# విశ్వాసంలో ఓ మెట్టు

32

'అయినా ఇంత అని అనుకోవాలి కదా! చెప్పండి' అన్నాడు నవ్వుతూనే. నవ్వటం ఆపి సీరియస్‌గా మాట్లాడితే బాగుండు అనుకున్నాడు సామ్యేలు. 'మీకు ఆ బాధ అవసరం లేదండీ. చాలాకాలం ప్రెస్ నడిపిన వాడిని. మీ ప్రెస్‌కి వచ్చిన తర్వాత ఏదో బాధ్యత కలిగింది. డబ్బులు కొరకు కాదుగాని సంతోషంగా వుండటానికి ఏదో ఒక పని చెయ్యాలి కదా!' అని చాల అనవసరమైన మాటలు మాట్లాడినట్లుగా అనిపించి చప్పున ఆగిపోయాడు సామ్యేలు.

'అయినా మీరు రోజూ రావాలి' అన్నాడు రెడ్డిగారు. నాలుగురోజులు పోయాక టీకొట్లో వందరూపాయలు కట్టాల్సివచ్చి రెడ్డిగారిని అడిగితే సాయంత్రం ఇస్తానన్నాడు. కాని సాయంకాలానికి ఇవ్వలేకపోయాడు. ఉదయం ఇచ్చాడు.

ఎవరో వచ్చి చలానా ఫారం ఉన్నదా అని అడిగాడు. సామ్యేలు వైపు చూచి అట్టపెట్టెలో ఉన్న చలానాఫారం చూపించి ఇవ్వమని చెప్పాడు. అది అమ్మిన డబ్బులు అర్థ రూపాయి రెడ్డిగారికి ఇవ్వబోతే సొరుగులో వెయ్యమని చెప్పాడు. న్యూస్‌పేపర్ చదువుతుంటే రైల్వే సర్వీస్ కమీషన్‌కి నమూనా కనిపించింది. అది రెడ్డిగారికి చూపించి 'ఇవి ప్రింట్ చేద్దామా?' అని అడిగాడు సామ్యేలు. ఆయన ఏమీ బదులు చెప్పలేదు. కాని సాయంత్రానికి ఆ ఫారమును కంపోజ్ చేసి మిషన్ మీద ఎక్కించాడు రెడ్డిగారు. చాలాకాలం తర్వాత మిషన్ మీద గంటన్నరలో వెయ్యికాపీలు ప్రింట్ చేశాడు సామ్యేలు. రైల్వే సర్వీస్ కమీషన్ అప్లికేషన్స్ దొరుకును అని చిన్న బోర్డు వ్రాసి ఆ రాత్రే బయట తగిలించాడు. నాలుగు రోజుల్లో అన్నీ అప్లికేషన్స్ అమ్మేశారు. మూడు నెలల్లో పదిహేను రకాల ఫారాలు తయారు చేసే అమ్మకానికి సిద్ధంగా వుంచారు.

స్కూలు పిల్లల పుస్తకాలు, డ్రైవింగ్ లైసెన్సులు బైండింగ్ మొదలుపెట్టారు. ప్రెస్ ఆదాయం పెరిగింది. ఎంతో పెరిగిందో రెడ్డిగారికి తెలియదు. ఉదయం అయిదు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు (మధ్యలో హాస్పిటల్ డ్యూటీలు తప్పితే) బైండింగ్ చేస్తూ, ఫారాలు అమ్ముతూ వచ్చే డబ్బంతా తను కూర్చున్న సొరుగులో వుంచి వెళ్లేటప్పుడు ఆ డబ్బులు రెడ్డిగారికి ఇచ్చి ఖర్చుకుగాను కొంత అడిగి తీసుకొనేవాడు. కొన్ని నెలలు గడిచిన తర్వాత తన అవసరాలకి తగినంత డబ్బులు మనస్సాక్షి ప్రకారం తాను తీసుకొని మిగిలిన డబ్బు రెడ్డిగారికి ఇచ్చేవాడు. ఎంత తీసుకున్నావు అని ఆయన ఎప్పుడూ అడగలేదు.

కొంతకాలం పోయిన తర్వాత వేల రూపాయల పేపరు నెల్లూరు నుండి తెప్పించటం, డబ్బులు ఇవ్వటం జరుగుతూ వచ్చింది. ఒకసారి పేపరుకు కట్టటానికి ఐదువేలు కొరవ అయింది. ప్రక్కనున్న మెడికల్‌షాపు భాస్కర్‌గారిని అడగ్గానే ఎందుకు అని అడక్కుండానే ఇచ్చాడు. వెంటనే నెల్లూరు నుండి వచ్చిన పేపరు ఏజంటుకు కట్టాడు సామ్యేలు. వారం తర్వాత అయిదువేలు సంగతి గుర్తు చేశాడు భాస్కర్‌గారు. 'మీకు కూడ డబ్బులు కొరతేనా' అన్నాడు సామ్యేలు. 'అది కాదండీ, మనిషికి ఎప్పుడూ డబ్బు కొరతగానే వుండాలి' అన్నాడు భాస్కర్‌గారు. ఆనాడు భాస్కర్‌గారు నేర్పిన పాఠం ఎప్పుడూ మర్చిపోలేదు సామ్యేలు.

ఒకరోజు ఉదయాన్నే ప్రింటింగ్ మిషన్ మీద పని చేస్తున్న సామ్యేలుతో 'ఈ ప్రింటింగ్ ప్రెస్ నీకు అప్పజెప్పి నేను వేరే వ్యాపకములో వుండాలని ఆలోచిస్తున్నాను' అన్నాడు రెడ్డిగారు మాటల సందర్భములో.

సామ్యేలు ఎవరు? రెడ్డిగారికి కనిగిరి నిండా బంధుజనం వున్నారు. అందరూ సామ్యేలును ప్రేమగా, గౌరవంగా చూస్తారు. సహజంగా అందరినీ గౌరవించి, అందరి అవసరా లకు అండగా నిలవటం బాలకృష్ణారెడ్డిగారి సహజనైజం. అయినా ఒక ప్రింటింగ్ ప్రెస్‌ని ఏమీ సంబంధం లేని సామ్యేలుకు అప్పచెప్పటం ఏమిటి? మాట వరసకి అలా అన్నాడేమోనని సంభాషణ పొడిగించాడు సామ్యేలు. కాని యధార్థంగానే ఆయన మనసులో ఏదో వుందని గ్రహించాడు సామ్యేలు.

ఆలోచనలు ఆరు సంవత్సరాలు వెనక్కి పరుగెత్తాయి. 1976లో ఒంగోలు పట్టణంలో రెండోసారి తను ప్రారంభిం చిన ప్రింటింగ్ ప్రెస్ తను తన తండ్రి ఇంటి నుండి బయటకు వచ్చి తన స్వంత డబ్బుతో స్నేహితుల సహాయంతో స్థాపించి నది నడిపిస్తున్నాడు. అందులో పనివారు కూడా పూర్వం తను హాస్టల్ నడిపేటప్పుడు చదువులకు స్వస్తి చెప్పి తిరుగుతున్న వారే. ఎన్నో కష్టాలతో రాత్రింబగళ్లు కష్టించి దానిని ఒక అత్యున్నత స్థితిలోనికి తీసుకొచ్చి పదిరాళ్లు సంపాదించి,

సంపాదించిందంతా ప్రెస్‌ని పెద్దదిగా చెయ్యటానికి ఖర్చు చేస్తే, 1979లో ఆ ప్రెస్ కూడా సామ్యేలు తండ్రి యొక్క ఆదాయమనే వాదన వినవచ్చింది. అప్పుడు ఏం చేయాలి? దేవుని మాట, దేవుని వాక్యప్రకారం ప్రెస్‌ని వదిలేసి కట్టుబట్టలతో బయటకి రావాలా?

బైబిల్లో అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు తన తండ్రి చనిపోయిన తర్వాత తన బావులను మరలి త్రవ్వించి నీళ్లు తెచ్చాడు. అప్పుడు గెరారు కాపరులు ఈ నీరు మాదే అని కలహించినందున ఆ బావి విషయము న్యాయ పోరాటము చేయకుండా ఆ బావిని వదలి, తనదైన మరొక బావిని బాగుచేసి నీళ్లు తెప్పించాడు. దాని కొరకు మరలా గెరారు వాసులు జగడమాడారు. మరలా దేవుని మీద నమ్మకంతో ఆ బావిని వదలి వెళ్లిపోయాడు.

ప్రెస్ విషయంలో న్యాయపోరాటం చెయ్యకుండానే ప్రెస్‌ని వదలి బయటకి వచ్చినప్పుడు స్నేహితులందరూ ఎగతాళి చేశారు. చేతకాని వాడన్నారు. దేవుడు సామ్యేలుకు అతని 41 సం॥ల వయస్సులో గవర్నమెంటు ఉద్యోగం ఇచ్చాడు. అంతేకాకుండా తను ఒక ప్రెస్‌కి ప్రొప్రయిటర్ని అనే విషయం ఆరు సంవత్సరాలలో పూర్తిగా మర్చిపోయిన తర్వాత కనిగిరిలో మరొక ప్రెస్‌ని ఏర్పాటు చేసి ఇచ్చాడు. దీని విషయంలో తను దేవునికి లెక్క అప్పజెప్పవలసి వుంది సామ్యేలు నిశ్చయించుకున్నాడు.

ప్రతిరోజూ ప్రెస్‌లోనే సమయమంతా గడచిపోతుంది. హాస్పిటల్లో ఏదైనా పని చెయ్యాలి. ఏదో ఒక పని చెయ్యాలి అని నిశ్చయించుకొని పెద్ద డాక్టరు రామసుబ్బారెడ్డిగారి ఇంటికి వెళ్లాడు. హాస్పిటల్ కాంపౌండ్‌లోనే ఆ ఇల్లు వుంది. సామ్యేలు చాలాసార్లు ఆ ఇంటికి వెళ్ళాడు. ఎప్పుడు వెళ్లినా ఆ ఇంట్లో మనుష్యులెవరూ నివసించటం లేదని అనిపిస్తుండేది. ఒకసారి డాక్టరుగారింటికి వారి చుట్టాలు ఆరుగురు వచ్చారు. అప్పుడు కూడ అయిదు నిమిషాలు ఎదురుచూసినా ఆ ఇంట్లో నుండి ఏ విధమైన మాటలు వినబడటంలేదు.

ఆయన ఒకరాత్రి కనీసం ఆరుసార్లయినా హాస్పిటల్లో పేషంట్లను చూడటానికి వస్తాడు. ఎప్పుడైనా, ఎవరినైనా కోపపడటంకాని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవటంకాని కనిపించలేదు. ఆయన క్రైస్తవుడు కాడు. కాని దేవునికి భయపడేవాడు. ఆయనతో పాటుగా తన కుటుంబాన్నంతటిని దేవుని భయంలో పెంచేవాడు. పనివారందరిని తండ్రివలె ప్రేమించేవాడు. అంటువంటి మంచిమనిషికి దేవుడు ఏదో ఒకరోజు తన రక్షణను అనుగ్రహించి నడిపిస్తాడని సామ్యేలు నిరీక్షణ కలిగివుండేవాడు.

ఉదయం తొమ్మిది గంటల నుండి పదిన్నర వరకు, సాయంత్రం నాలుగు నుండి ఐదు వరకు ఒ.పి.లో చీట్లు వ్రాయటానికి డాక్టరుగారిని ఒప్పించాడు సామ్యేలు. అప్పటి నుండి హాస్పిటల్లో ఒక ఉద్యోగిగా కనిగిరి చుట్టుప్రక్కల గ్రామాలలో సామ్యేలు పరిచయస్తుడయ్యాడు. హాస్పిటల్లో ఏ పనైనా ముందు ఓ.పి. చీటి తీసుకొని పోవాలి కనుక ప్రతి ఒక్కరూ సామ్యేలుకు పరిచయమవటం ప్రారంభమైంది. ఒంగోలు జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్‌గారి దగ్గర్నుండి కనిగిరి హాస్పిటల్‌కు టెలిగ్రామ్ వచ్చింది. అర్జంటుగా డ్రైవర్ని ఒంగోలు పంపించమని. సామ్యేలు ఒంగోలు వెళ్లి కనిగిరి జిల్లా ఆఫీసర్‌కి కనిపించాడు. హైదరాబాద్‌లో కనిగిరి హాస్పిటకు ఒక పాత అంబులెన్సును కేటాయించారు, వెళ్లి కనిగిరికి తీసికొని రమ్మన్నారు. హైదరాబాద్ వెళ్లటానికి చార్జీలు, అంబులెన్స్ తీసుకు రావడానికి డీజిల్ కొరకు డబ్బులు అడిగాడు సామ్యేలు. ఆఫీసుకు వెళ్లి అడ్వాన్సు కొరకు ఎవర్ని అయినా అడిగి రశీదు రాయించుకొని రమ్మన్నారు. నేనే వ్రాసి ఇస్తాను మేడమ్ అన్నాడు సామ్యేలు. 'నీకు వచ్చా, అయితే వ్రాయి' అన్నారు. తన డైరీలో నుండి ఒక కాగితం చించి ఇంగ్లీషులో ఐదు వందలు ముట్టినట్లుగా వ్రాసి సంతకం చేసి ఇచ్చాడు సామ్యేలు.

అది చూసి ఆఫీసరు 'ఏమి చదువుకున్నావు?' అంది. 'బి.ఏ. చదివాను' అన్నాడు సామ్యేలు. 'మైగాడ్, బి.ఏ. చదివి డ్రైవరు ఉద్యోగమా?' అని ఆలోచించి, 'ఉద్యోగము చేస్తూ, బి.ఏ. చదివావా?' అంది. 'లేదు మేడమ్, 1961లో బి.ఏ. చదివాను' అని తన కథ క్లుప్తంగా చెప్పాడు సామ్యేలు. ఆమె తన కారులో సామ్యేలును ఇంటికి తీసికొని వెళ్లి తన భర్త ఆర్.యం.ఓ. ఓబయ్యగారికి పరిచయం చేసి, ఎలాగైనా ఇతనికి ప్రమోషన్ ఇప్పించండి అంది. ఆ కథ అంతటితో ఆగిపోయింది. సామ్యేలు హైదరాబాద్ వెళ్లి అంబులెన్సు తీసికొని కనిగిరి వచ్చాడు. ఏదైనా అర్జంటు కేసును ఒంగోలు తీసుకొని వెళ్లటానికి ఏ రాత్రి అయినా కబురు వస్తే వెళ్లేవాడు. మిగిలిన రోజులన్నీ మామూలుగానే గడిచి పోతున్నాయి.

ఒకరోజు పడుకోబోయే ముందు తన జీతము, ఇంటి ఖర్చు లెక్క వేశాడు. తనకు ప్రస్తుతం వున్న అప్పులు, వాటికి కట్టే వడ్డీ అన్నిటిని ఆలోచిస్తే 13 వేలు అప్పు వుంది. అందుకుగాను పది రూపాయలు వడ్డీ కట్టవలసిన బాకీలకు గాను వడ్డీ కడుతున్నాడు.

(ఇంకావుంది)

బాలల శీర్షిక

# యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట....

**యెహోవాయందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము** (సామెతలు 9:10), **యెహోవా యందు భయభక్తులు గలిగియుండుట తెలివికి మూలము** (సామెతలు 1:7). ఈ రెండు వచనాలు మన గమనించినచో యెహోవాయందలి భయము కలిగియుండుట వలన మనకు తెలివిని, జ్ఞానాన్ని కలిగిస్తుంది. ఈరోజుల్లో తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా తెలివితేటలు, మంచి జ్ఞానము సంపాదించాలి అనే వుద్దేశ్యంతో ఎంతో డబ్బు వెచ్చించి ఈలోక సంబంధమైన చదువు చదివించటానికి ప్రయాస పడుతూ వుంటారు. అయితే ఈలోక జ్ఞానము దేవుని దృష్టికి వెర్రితనముగా వుంటుంది. నేడు బిడ్డలను చదివించే దాంట్లో వారి యొక్క బ్రతుకుదెరువు కోసం కూడ చదివిస్తుంటారు. అంటే బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించి, బాగా డబ్బు సంపాదించాలి అన్న వుద్దేశ్యం కూడా కలిగి బిడ్డల యొక్క చదువు కొనసాగుతుంటుంది. అయితే **యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జీవ సాధనము** (సామెతలు 19:23) అని కూడా బైబిలు చెప్తుంది. చదువుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరమే. అయితే చదువే మనిషిని బ్రతికిస్తుంది అనుకోకూడదు. చదువుకోవడానికి కావలసిన జ్ఞానాన్ని, తెలివిని, ఆరోగ్యాన్ని దయచేసేది దేవుడే అన్న విషయం గుర్తుంచుకొని దేవునియందలి భయము కలిగి జీవించాలి.

చిన్నబిడ్డలు చేసే ప్రతి పనిలో దేవునికి భయపడటం నేర్పించాలి. దేవుడు మన జీవితంలో, మన కుటుంబములో ఒక భాగము అనే విషయాన్ని తల్లిదండ్రులు వారికి నేర్పాలి. దేవున్ని అడగటం ద్వారా మనం అనేక మేలులు పొందగలము, దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు అనే విషయం పిల్లలు గ్రహించేలా, వారికి అర్ధమయ్యేలా వారి ప్రవర్తన వుండాలి. ఎందుకంటే బిడ్డల యొక్క ప్రతి ప్రవర్తనలో వారి తల్లిదండ్రుల ప్రవర్తన కనిపిస్తుంది. తల్లిదండ్రులు దేవునియందలి భయభక్తులు కలిగి బిడ్డలను దేవునిలో పెంచడానికి శ్రద్ధ చూపినట్లయితే వారు దేవునిలో ఎదుగుతారు. తలిదండ్రులు నామకార్ధ క్రైస్తవులుగా జీవిస్తే బిడ్డలు కూడా నామకార్ధ క్రైస్తవులుగానే జీవిస్తారు. దేవుడు అంటే కేవలం బైబిలు చదువుకోవటం, ప్రార్ధించటం, చర్చీకిపోవడమే అనే భావన బిడ్డలలో కలిగిస్తే, అత్యవసర సమయాల్లో, క్లిష్ట పరిస్థితుల్లో దేవుని మీద ఆధారపడడం వారికి తెలీదు.

బిడ్డలు పుట్టి వారు పెరిగి పెద్దవారయ్యేటప్పుడు వారికి పండ్లు వచ్చే సమయంలో తల్లి కొంతకాలం తన వ్రేలితో పండ్లను శుభ్రం చేస్తుంది. తరువాత బిడ్డ వ్రేలు తీసుకొని వారి పండ్లను శుభ్రం చేయిస్తుంది. ఆ తర్వాత బిడ్డకు చెప్తుంది పండ్లు తోముకో అని. ఆ తర్వాత పండ్లు తోముకున్నావా? అని గుర్తుచేస్తుంది. ఇలా పండ్లు తోముకోవడం విషయంలో ఎంతో శ్రద్ధ వహించటం వలన వారు ఎంత పెద్దవారైనప్పటికీ, ముసలి వారైనప్పటికీ పండ్లు తోముకోవడం ఎప్పటికీ మర్చిపోరు. పొరపాటున కూడా మర్చిపోరు. తిన్నా తినక పోయినా చచ్చేవరకు కూడా ప్రతిరోజూ పండ్లు తోముతారు. పండ్లు తోముకొనే వరకు ఏ పనీ చేయరు. కొంతమంది రోజుకు రెండుసార్లు తోముతారు. మరి ఇదే ప్రయోగాన్ని బైబిలు చదివించే విషయంలో కాని, ప్రార్ధన చేపించే విషయంలో కాని ప్రయోగించరు. అలా బిడ్డల చేత ప్రతిరోజు బైబిలు చదివిస్తే వారు జీవితాంతం ప్రతిరోజూ బైబిలు చదువుతారు. అసలు బైబిలు చదవకుండా ఏ పని చేయరు. ఇదంతా కేవలం తల్లిదండ్రుల మీద ఆధారపడి వుంది.

బిడ్డలు ఆత్మీయంగా ఎదిగి, దేవుని యందలి భయభక్తులు కలిగి జీవించటం ద్వారా జ్ఞానము, తెలివి సంపాదించుకోవడం ద్వారా అది వారి జీవసాధనముగా మారుతుంది. **అంతేకాక యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట చెడుతనము నసహ్యించుకొనుటయే** (సామెతలు 8:13). మరి చిన్నబిడ్డలు చెడుతనమును అసహ్యించుకోవాలంటే యెహోవాయందలి భయభక్తులతో పెంచటం తప్ప వేరే మార్గము లేదు. ఈలోకపు చదువుల వలన బిడ్డలు చెడుతనమును అసహ్యించుకోరు అనటానికి నేటి సమాజంలో జరుగుతున్న అనేక చెడ్డకార్యాలలో చదువుకొనే వారు వుండటం మనం చూస్తున్నాము. కాబట్టి బిడ్డల యొక్క ఆత్మీయస్థితి కుటుంబములోనే ప్రారంభం అవుతుంది. అది తల్లిదండ్రుల ప్రధానమైన భాధ్యత.

# జనులు మిమ్మును నిందించి...

తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రస్తుతం అమెరికాలో ఎన్నారైగా వున్న అనిల్ దంపతులు దైవజనులు శాంతవర్ధన్‌గారి పరిచర్యలో రక్షణ భాగ్యము పొందారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఒక్కొక్క తెలంగాణా జిల్లాల్లో శుభసందేశ స్వస్థత మహాసభలు నిర్వహిస్తూ ఇప్పటికి పది సభలు జరిపించారు. చివరిగా ఈ సంవత్సరం ఆఖరి జిల్లాగా ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల పట్టణంలో సభలు ఏర్పాటుచేసి రెవ.డా॥ శాంతవర్ధన్‌గారిని దైవసందేశము ఇవ్వటానికి ఆహ్వానించారు.

అందుకుగాను కరపత్రికలు అచ్చువేయించి, అందులో శాంతవర్ధన్‌గారు గుడ్‌న్యూస్ మెసెంజర్స్ పేరున కొనసాగిస్తున్న పన్నెండు రకాల పరిచర్యలను గురించి, తొమ్మిది నిమిషాలు గుండె కొట్టుకోవటం నిలచిపోయి క్రీస్తుప్రభుని కృపవలన తిరిగి పునరుజ్జీవితులైన శాంతవర్ధన్‌గారి సాక్ష్యమును ప్రచురించారు. అంతేకాక వి.సి.డిల ద్వారా పైనుదరించిన సాక్ష్యమును ఆదిలాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో ప్రదర్శించటం జరిగింది. మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో సభలు ప్రారంభమైనవి.

ఈ సభల విషయం కలవరపడిన కొంతమంది పెద్ద గుంపుగా కూడి పట్టణ వీధులలో సి.యం. డౌన్ డౌన్, శాంతవర్ధన్ గోబ్యాక్ అని అరుస్తూ అలజడి సృష్టించారు. తర్వాత పట్టణ ప్రధాన కూడలిలో శాంతవర్ధన్‌గారి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనేకమంది హిందువులను మతమార్పిడికి ప్రోత్సహిస్తున్నారని శాంతవర్ధన్‌గారిని అరెస్టు చేయాలని, సభలు నిలిపివేయాలని నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి ఆర్.డి.ఓకు మెమోరాండం ఇచ్చారు.

మహాసభలను అధికారులు అడ్డుకోకపోతే తామే ఆ పని చేస్తామని బి.జె.పి. నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానికి ఆర్.డి.ఓగారికి వినతిపత్రం సమర్పించిన వారిలో పట్టణ బి.జె.బి. అధ్యక్షుడు మాల్యల శ్రీనివాస్, భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ కటారి రవీందర్‌రావు, ఎ.బి.వి.పి. కన్వీనర్ తులా ఆంజనేయులు, విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి వంగ శ్రీశైలం, బి.జె.పి. అసెంబ్లి కన్వీనర్ తులా మధుసూదనరావు తదితరులు వున్నారు.

సభలు జరుగుతున్న ఆవరణలో అదేరోజున చివరిరోజు ఆదివారం ప్రభుత్వము ఒక వినోద కార్యక్రమము జరుప నిశ్చయించినారు కావున క్రైస్తవసభ జరుప వీలులేదని స్థానిక తహసీల్దారుగారిచే ఒక నోటీసు పంపించారు. ఇటువంటి ఉద్రిక్త వాతావరణంలో సభలు జరుగకపోవచ్చునని అనేకమంది భావించారు. ఈ ఆందోళన వార్తలను ఏప్రిల్ 4వ తేదీన సాక్షి మరియు ఆంధ్రజ్యోతి దినపత్రికలలో పట్టణ ఎడిషన్‌లో ఫోటోలతో ప్రచురించారు.

యేసుప్రభువు మహాకృపవలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గంలోని ఒక సీనియర్ కేబినెట్ మంత్రి జోక్యంతోను, దేశవ్యాప్తంగా ఈ వార్త తెలుసుకొన్న పలువురి ప్రార్థనల ప్రభావముతో ఈ సభలకొచ్చిన అన్ని ఆటంకములు తొలగిపోయి సభలు అద్భుతముగా, మిక్కిలి దీవెనకరంగా ముగిశాయి.

వేలాదిమంది ఈ సభలకు హాజరయ్యారు. అనేకులు యేసును తమ స్వరక్షకునిగా స్వీకరించి తమ ఆత్మలను ఆయనకు సమర్పించారు. శాంతవర్ధన్‌గారు దైవసందేశము నందింపగా శ్రీ షాలీగారి ఆధ్వర్యములో గుడ్‌న్యూస్ మెసెంజర్స్ టీము అన్ని సవాళ్లను ఎదుర్కొనినది. స్థానిక పాస్టర్లు ఐ.పి.యం.ఏ.ఆర్. సహకారంతో మహాసభలు జయకరంగా జరిగాయి.

ప్రఖ్యాత చలనచిత్ర సంగీత దర్శకురాలిగా ప్రపంచంలోనే వినుతికెక్కిన, గిన్నిస్‌బుక్‌లో పేరు నమోదు చేయబడిన డా॥ శ్రీలేఖగారు, ప్రఖ్యాత యువ సంగీత దర్శకుడు డా॥ జె.కె.గారి ఆధ్వర్యములో ఈ సభలలో సుమధుర క్రైస్తవ గీతాలను గానముచేసి ప్రజలను మైమరపింపజేశారు.

రెండవ రోజున పట్టణంలో డా॥శాంతవర్ధన్‌గారి ప్రార్థనాశీర్వాదములు పొందిన గోండులు తమ జాతి నృత్యమును ప్రదర్శించటానికి ఆదిలాబాద్ దట్టమైన అడవులలో నుండి వచ్చి తమ జాతి నృత్యప్రదర్శనను జరిపారు.

సమస్త ఘనతా మహిమా ప్రభావములు ప్రభువునకే చెల్లునుగాక! ఆమెన్.

# యేసుక్రీస్తును ఎదిరించి ఓడిపోయిన హేతువాది వివరణ

యేసుక్రీస్తు మనుష్యావతారునిగ జన్మించి రెండువేల సంవత్సరాలైంది. ఆనాటి యేసుప్రభువును ఈనాటి హేతువాది ఎదిరించుట ఎలా సాధ్యం? ఎవరు నమ్మగలరు? ఇదంతా కట్టుకధా? కల్పితమా? కేవలం ఎదిరించుటే కాదు. ఎదిరించి ఓడిపోవుట, ఎంత విడ్డూరము? ఇంకా ఇంకా ఎన్నెన్నో సందేహాలతో సతమతమై అనేకమంది నమ్మకపోవచ్చు. హేళనగా భావించవచ్చు.

అయితే నేను నేనే హేతువాదిగా యేసుక్రీస్తును ఎదిరించి ఓడిపోయిన విషయము నూటికి నూరుపాళ్ళు యధార్థం. జరిగినట్టి అనుభవము ప్రకటించునట్టి సజీవ సాక్ష్యము.

యేసుక్రీస్తును మామూలు మనిషిగా భావించినచో మీరు సత్యమును గ్రహించలేరు. ఒక మామూలు మనిషి చనిపోయిన వారిని నోటి మాట ద్వారా బ్రతికించగలడా? పుట్టు గ్రుడ్డివారికి చూపు, రక్తస్రావము, పక్షవాతము, కుష్టురోగము మొదలగునవి నోటి మాట ద్వారా స్వస్థత కలిగించుటను ఎప్పుడైనా విని యున్నామా? హృదయములోని తలంపులను తెలిసికొనుట ఎవరి తరము?

ఫిలిప్పీ 2:6 ఆయన దేవుని స్వరూపమును కలిగిన వాడైయుండి దేవునితో సమానముగా వుండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదుగాని, మనుష్యుని పోలికగా పుట్టి దాసుని స్వరూమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోక మందున్న వారిలో గాని భూమి మీద వున్న వారిలోగాని భూమి క్రింద వున్నవారిలోగాని ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామము ఆయనకు అనుగ్రహించెను.

పై వాక్యమును ఒకటికి నాలుగుసార్లు చదివినట్లైతే యేసుక్రీస్తు ఎవరైనది గ్రహించగలము. యేసుక్రీస్తు మామూలు మనిషి కాదు. దేవుడైయుండి దేవుని కుమారునిగ అవతరించి మనుష్యులకు అసాధ్యమైన అద్భుతములను చేసియున్నాడు. యేసు దేవుని వాక్యమైయున్నాడు. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడి యున్నది (ప్రకటన 19:13). మృతుడనైతినిగాని ఇదిగో యుగయుగము లకు సజీవుడనైయున్నాను (ప్రకటన 1:18).

దేవుని వాక్యమును ఉచ్ఛరించు ప్రతివారిని సజీవుడును ఆత్మయైయున్నట్టి యేసుక్రీస్తు గమనిస్తూ వున్నాడు. ప్రభువే ఆత్మ (2కొరింథి. 3:17). యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద వుండును. చెడ్డవారిని మంచి వారిని అవి చూచుచుం డును (సామెతలు 15:3). ఇంతటి శక్తి గలిగినట్టి దేవుడు విమర్శకుల తర్కములు వారి తలంపులు గమనించుననుటలో సందేహమేమి లేదు.

యేసుక్రీస్తు సజీవుడు. సర్వాంతర్యామి, గనుక ఎల్లప్పుడు అందరిని వారి హృదయాలోచనలను గమనిస్తూ వుంటాడు. మరియు క్రీస్తు వాక్యమై యున్నాడు. కనుక వాక్యమును ఉచ్ఛరించువారి హృదయముల యొద్ద పరిశుద్ధాత్మ కాచుకొని యుంటాడు.

నేను యేసుక్రీస్తును ఎదిరించాను. అనగా దేవుని వాక్యమును గూర్చి నిర్లక్ష్యముగా, హేళనగా వాదించాను. ఆయన నామమును దూషించి, అవమానపరచి, బైబిలంతా మోసం, దగా, అబద్ధమని వాదించేవాడను. అడ్డమైన మాట లతో చాలా చులకనగా నీచముగా విమర్శించేవాడను. దేవుడుంటే రుజువు పరచమని లక్ష రూపాయలు సవాలు చేసేవాడను. నాకు జవాబిచ్చే వారు తటస్థపడలేదు. కనీసము దేవుడంటే ఆత్మయని చెప్పినవారు ఒక్కరును లేరు. ఇదంతా యేసుక్రీస్తును ఎదిరించుట, అవమానించుట, దూషించుటయై యున్నది.

ఎట్లనగా -

అపో.కార్య. 9:4 అప్పుడతడు నేలమీద పడి సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను. ప్రభువా, నీవెవడవని అతడడుగగా ఆయన -నేను, నీవు హింసించుచున్న యేసును.

వాస్తవంగా యేసు యొక్క శిష్యులను స్త్రీలను, పురుషు లను సౌలు క్రూరముగా హింసించుచున్నాడు (అపో.కార్య. 8:3). అయితే ప్రభువు నీవేల నన్ను హింసించు చున్నావు? నీవు హింసించుచున్న యేసును అని చెప్పుచున్నాడు.

మత్తయి 25:31-46లో కుడివైపున వున్నవారిని చూచి

ఈ నా సహోదరులకు మీరు (సహాయము) చేసితిరి గనుక నాకు చేసితిరనెను. ఎడమవైపున వున్నవారిని చూచి ఒకనికిని మీరు (సహాయము) చెయ్యలేదు గనుక నాకును చెయ్యలేదనెను.

యోహాను 15:18 లోకము మిమ్మును ద్వేషించిన యెడల మీకంటే ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు. కాబట్టి నేను హేతువాదిగా క్రైస్తవులతో చేసిన తర్కములు, అవమానము, దూషణలు అన్నియు యేసును హింసించుటయై యున్నది. దేవుని నమ్మిన వారిని హింసించినా, అవమానించినా లేక సహాయము చేసి ఆదరించినా అదంతా దేవునికే వర్తిస్తుంది.

కాబట్టి నేను చేసినట్టి ఘోరపాపాలను చూస్తూ కూడా హృదయాలను పరిశోధించే దేవుడు నాపై ప్రతీకారము చూపలేదు. ఎందుకనగా దేవుడు ప్రేమాస్వరూపి, మనుష్యులు శ్రమ పడుట ఆయనకిష్టము లేదు. ప్రతిఒక్కరూ మారుమనస్సు పొంది రక్షింపబడాలి.

యేసును సిలువపై హింసించి దూషించి హేళన చేసి చిత్రవధ చేసిన వారందరిని క్షమించమని తండ్రికి విన్నవించుకొని ప్రాణం విడిచినట్టి మహోన్నతుడు. దేవుడు ఆత్మఅను సత్యమును నా హృదయములో వినిపించి ముద్రించుట ద్వారా నాలోని హేతువాది ఓడిపోయి పారిపోయాడు.

**యేసుక్రీస్తు నన్ను రక్షించియున్నాడు.**

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).

యేసునందు విశ్వాసముంచని నేను హేతువాదిగా మారిపోయి నిత్యజీవమునకు వ్యతిరేకినైతిని. అయితే దేవుని వాక్యము ఒక పొల్లయినను తప్పిపోరాదు. అందుకే విశ్వసించిన వారు నశింపక నిత్యజీవము పొందాలి. గనుక యేసు తన కృపచేతనే నన్ను రక్షించియున్నారు. పై వాక్యము నాలో అక్షరాలా నెరవేరింది. దేవునికి స్తోత్రములు. కాబట్టి నేను యేసుక్రీస్తును ఎదిరించి ఓడిపోయిన హేతువాదినని ప్రకటించుట సమంజసము.

**హేతువాదమనగా....**

హేతువాదమును అనేక భాగములుగా విభజించి మూఢనమ్మకాలే ముఖ్యాంశంగా ప్రకటిస్తున్నాను. అందులో దేవుడు లేడు అనుటయే ప్రధానాంశం.

హేతువాదమును సర్వస్వతంత్రమైన మానవ హక్కుగా భావించి ప్రకటించినను, దేవుడు లేడు అనుటనుబట్టి ప్రభుత్వ గుర్తింపు వుండదు. గనుక హేతువాదియనుటకు ఏదేని సంఘంలో సభ్యత్వం ఉండనవసరంలేదు. కనుక తమలో తాము దేవుడు లేడు అని నిశ్చయించుకొనిన ప్రతివారు హేతువాదిగా భావించుకొనుట పరిపాటియై యున్నది.

ప్రతిఒక్కరూ హేతువాద సిద్ధాంతాలను నెరవేర్చు కొనక పోయినను అనేకమంది హేతుతత్వమును స్వాభావికంగా కలిగియుండుటనుబట్టి వారి భవిష్యత్‌ను వారే నిర్ణయించుకొని వారి సమస్యలకు పరిష్కారం కనుగొని అవరోధాలను అధిగమించి అనుకున్నది సాధిస్తారు. కమ్యూనిస్టు పార్టీవారి సిద్ధాంతాలలో కూడ దేవుడు లేడు అనుటను వినుచున్నాము.

క్రియలు లేని విశ్వాసులు (యాకోబు 2:20) కూడ వారి బాధల కొరకు ప్రార్ధనలు చేసి ఫలితము లేక దేవుడు లేడని నిశ్చయించుకునే వారున్నారు. ఈ విధంగా ప్రపంచంలో, కానరాని హేతువాదులు, రహస్య హేతువాదులు, గుర్తింపులేని హేతువాదులు కొల్లలుగా వున్నారు. గనుక నన్నెవరూ సిద్ధాంతములు సంఘ సభ్యత్వము వగైరా ప్రశ్నింపనవసరము లేదు.

మొత్తం మీద హేతువాదమును అందలి తత్త్వమును అనుసరించి ఆలోచించి సత్యమును కనుగొని ఒక స్థిరమైన నిర్ణయానికి చేరుకొని నేను ఈ సాక్ష్యమును వ్రాయగలిగినందులకు హేతువాదుల ప్రచారము మొదటి కారణమైనందువల్ల హేతువాద ప్రముఖులు యావన్మందికి నా యొక్క కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.

**ఋజువులనగా....**

దేవుని ఋజువు పరచమని అడిగేవారు - మొదట నిష్పక్షపాతంగా, నిస్వార్ధంగా ఆలోచించి గ్రహించాలి.

ఋజువులనగా - నమ్ముటకు ఆధారములు. ఋజువులను రెండు రకములుగా విభజించినచో

1. దృశ్యమైనవి, 2. అదృశ్యమైనవి.

1. దృశ్యమైన ఋజువులను అందరూ గ్రహించగలరు. ఉదా:- తాజ్‌మహాల్ ఉన్నదియని నమ్మనివారు ఖర్చులు భరించి ఆగ్రావెళ్లి చూచి నమ్మాలి. అంతేకాని తాజ్‌మహాల్ మన యొద్దకు రాదు. అలాగే ప్రతి విషయమును ఋజువు పరచుకోవాలి. అంటే అందుకుగల నియమ నిబంధనలను పాటించాలి. పైగా గ్రహించుటకు తగిన జ్ఞానము, ఆసక్తి, సహృదయము కలిగియుండాలి.

2. అదృశ్యమైన ఋజువులు గ్రహించుట కొందరికే పరిమితం. ఉదా:- గాలి (వాయువు) కంటికి కనబడదు. పట్టుకుంటే దొరకదు. అంతమాత్రాన గాలిలేదని ఎంతటి అజ్ఞాని కూడా చెప్పజాలడు. గాలిని ఋజువు పరచుటకు

కొన్ని పద్ధతులున్నవి. సుళువైన పద్ధతి, గాలి వలన జరిగే పనులనుబట్టి గుర్తించుట. మరొక పద్ధతి స్పర్శ జ్ఞానము.

విద్యుత్ శక్తి : ఇది కూడ కంటికి కనబడదు. దానివలన జరిగే పనులనుబట్టి లేదా టెస్టర్‌తో గుర్తించగలరు. అంతరిక్ష పరిశోధనలు, వైద్య పరిశోధనలు మరియు రేడియో, టి.వి., వైర్‌లెస్ వగైరా ప్రసార పద్ధతులలోని నిగూఢ రహస్యములను ఎలా తెలిసికోగలం? అందుకు తగిన విద్య, మేధాశక్తి, ఆసక్తి, జ్ఞాపకశక్తి ఎన్నెన్నో అర్హతలు కలిగియుండాలి. అంతేకాదు అందుకు సంబంధించిన పద్ధతులను వ్యయప్రయాసలను తప్పని సరిగా పాటించాలి.

ఇదే క్రమంలో పరిశుద్ధ గ్రంథంలో తెలుపబడిన ఆత్మ యైన దేవుని గుర్తించాలంటే అందులో వ్రాయబడిన పద్ధతులను నియమ నిబంధనలను పాటించాలి. అందుకు తగిన ఆసక్తి విధేయత పట్టుదల లేనివారు ఎన్ని పరిశోధనలు చేసినను గ్రహించలేరు.

ఇందునుబట్టి ఆత్మసంబంధులు కానివారు అనగా ప్రకృతి సంబంధులు దేవుని ఆత్మ విషయాలను అంగీకరించ రనియు అవి వారికి వెర్రితనముగా ఉండుననియు బైబిల్‌లో వ్రాయబడియున్నది. అయితే ఆసక్తి కలిగి వాక్యానుసారముగా నడుచుకున్న వారికి సాధ్యమే. అలాకాకుండా దేవుడంటే జేబులో పెన్‌లాగా, చేతి గడియారంలాగా ఋజువు పరచమని అడిగేవారు అసలైన అజ్ఞానులు, అమాయకులు, పిచ్చివాళ్లు.

ఇప్పుడు చెప్పండి ఎవరు పిచ్చివాళ్లు? నియమ నిబంధ నలు పాటించి, ఆత్మకే పరిమితమైన దేవుని ఆత్మతో ఆరాధించే వారు పిచ్చివాళ్లా? లేక నియమ నిబంధనలతో పనిలేదని, దేవుని పట్టుకొచ్చి మాకు చూపించమని చెప్పేవాళ్లు పిచ్చివాళ్లా?

భయం అంటే అందరికి తెలుసు. భయాన్ని ఋజువు పరచమంటే ఎలా ఋజువు పర్చాలి? భయం అనగా కేవలం భావం మాత్రమే. ఈ భావం వలన శరీరమెంత తల్లడిల్లి పోతుందో మనకు తెలుసు కాబట్టి శరీరమెల్లప్పుడు భావము నకు లోనగుట మామూలే భయం, సంతోషం, కోపం, దుఖం ఏ భావమైనను ఆత్మకు సంబంధము కలిగియుండుటను బట్టి ఆత్మయే శరీరమును నడిపించునదియని అర్థమగుచున్నది.

ఆత్మయే జీవింపచేయుచున్నది. శరీరము కేవలం నిష్ప్రయోజనము (యోహాను 6:63).

కాబట్టి ఆత్మను ఋజువు పరచుకోవాలంటే ఆత్మతోనే గాని మరొక మార్గము లేనే లేదు.

**- స్వర్గీయ వి.జె. షడ్రక్**


యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు
అనంతపురం జిల్లా, డౌరోళ్ళపల్లి,
ఓ.డి.సి.మండలంనందుగల గ్రేస్ సిటీలో
మే నెల 20వ తేదీ నుండి 24 వరకు
హన్నాకృప మెమోరియల్ చర్చి
బెంగుళూరు వారు నిర్వహించు

**"యూత్ క్యాంప్"**

కొరకు ప్రార్థించండి

వివరాలకు :
**రెవ. కె.వి.చంద్ర** (బెంగుళూరు)
సెల్ : 09242788731,
**ఎన్.ఆర్. కొడవటికంటి** (ఒంగోలు)
సెల్ : 9908822365



సాక్ష్యము

# కరణం జ్ఞానశేఖర్

మాది చిత్తూరు జిల్లా రాయలపేట గ్రామము మా తండ్రిగారు కరణం కుప్పుస్వామి, అమ్మ జ్ఞానమాంబ. తండ్రి సర్వేయర్‌గా పనిచేసేవారు. మేము అయిదుగురు సంతానము. నేను మగవాళ్లలో మూడవవాడను. ఒక అక్క, ఒక చెల్లి, ఇద్దరు అన్నలు. 1958లో పుంగనూరులో జన్మించాను. నాకు ఏడు సంవత్సరాల వయస్సులో పోలియో వ్యాధిసోకి కుడికాలు ఎడమచెయ్యి వైకల్యము చెందినవి. నాన్నగారు ఉద్యోగరిత్యా సత్తెనపల్లిలో ఉన్నప్పుడు నేను ఎలిమెంటరీ స్కూల్లో చదివాను. తరువాత కురిచేడులో పదవ తరగతి పాసయ్యాను. నరసరావుపేటలో డిగ్రీ పూర్తి చేశాను.

మేము శైవబ్రాహ్మణులము. అందువలన హిందువుగానే జీవించాను. 1993లో మా తల్లిదండ్రులు చనిపోయిన తరువాత మా చెల్లెలు దగ్గర తిరుపతిలో వున్నప్పుడు జీవనజ్యోతి పబ్లిక్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ వున్నాను. నా అంగవైకల్యము కారణంగా నేను అనేక విధాలుగా సాంఘీక జీవితములో హేళనలు ఎదుర్కొనటం, నా వారుగా నన్ను ప్రేమించేవారు, ఆదరించేవారు లేక జీవితం దుర్భరమై మరణించవలెనన్న కోరిక నాలో బలంగా వుంది. వేదనతో దుఃఖముతో రెండుసార్లు ఆత్మహత్యకు విఫలయత్నం చేశాను.

అటువంటి పరిస్థితులలో తిరుపతిలో మా యింటికి దగ్గర్లో వున్న చెన్నకేశవులు ఆయన భార్య సోఫియాగార్లతో పరిచయం ఏర్పడినది. క్రమముగా వారితో స్నేహం ఎక్కువ అయింది. ఆ కారణంగా నా పరిస్థితి గ్రహించిన చెన్నకేశవులు గారు తాను కూడ ఒకప్పుడు యేసుని ఎరుగని అన్యజాతి వాడినని యేసుప్రభువును నమ్ముకొని బైబిలు చదువుట ద్వారా ప్రార్థనలకు వెళ్లుట ద్వారా రక్షణ పొంది, మనశ్శాంతితో జీవిస్తున్నానని నేను కూడా యేసుప్రభువును నమ్ముకుంటే హృదయములో శాంతి దొరుకుతుందని చెప్పాడు.

మా యింటి ఎదురుగా ఒక చిన్న చర్చి వుంది. నేను అక్కడ నుండి వినబడే వాక్యము వింటూ వుండేవాడిని. తర్వాత చెన్నకేశవులుగారు నన్ను మందిరానికి తీసికొని వెళ్లాడు. అప్పటి నుండి నేను యేసును గురించి తెలుసుకోవటం ప్రారంభించాను.

2003వ సంవత్సరములో చెన్నకేశవులుగారు కుటుంబ సమేతంగా బెంగుళూరులో కంపాషన్ సంస్థలో రెవ. డా॥ జోసఫ్‌గారితో కలసి పనిచేయుటకు వెళ్తూ నన్ను కూడా బెంగుళూరు తీసికొని వెళ్ళారు. అక్కడ ఎప్పుడూ జరిగే ప్రార్థనలు, వాక్యపరచర్యలో నేను ఎంతో ఎదిగాను. ఒకసారి జోసఫ్‌గారు ఒంగోలు నుండి బెంగుళూరు వచ్చి నన్ను ఒంగోలులో వున్న ఐ.ఈ.ఆర్.ఎఫ్. శరణాలయంలో వార్డన్‌గా పనిచేయుటకు పిలిచారు. నేను ఒంగోలు వచ్చిన తర్వాత 2005వ సంవత్సరములో యేసుప్రభువునకు నా జీవితం సమర్పించి ఆయనను నా స్వరక్షకునిగా స్వీకరించాను. రెవ. సామ్రాట్‌గారు నాకు బాప్తిస్మము ఇచ్చారు.

అక్టోబరు నెల 2005లో నేను బెంగుళూరు నుండి ఒంగోలు వస్తున్నాను. బెంగుళూరు దగ్గర యశ్వంత్‌పూర్ రైల్వేస్టేషన్‌లో పొరపాటున రైలు అనుకొని ఒక కంపార్ట్ మెంట్‌లో ఎక్కాను. ఆ రైలు సుమారు పన్నెండు మైళ్ల దూరం వెనక్కి వెళ్లి ఆగిపోయింది. అక్కడ జనసంచారం లేదు. కంపార్ట్‌మెంట్ నుండి దిగలేకపోయాను. ఏం చేయాలో తోచక ప్రార్థన చేసుకుంటూ నేను తలుపు దగ్గర వున్నాను. నా మొర ఆలకించిన ప్రభువు ఇద్దరు వ్యక్తులను నా వద్దకు పంపినట్లుగా వచ్చారు. ఆ వ్యక్తులు నన్ను కంపార్ట్‌మెంట్‌లో నుండి దింపారు. ఒకవైపు వర్షం పడుతుంది. చుట్టూ చీకటిగా వుండి పన్నెండు మైళ్లు ఎటువంటి అలసట లేక సునాయాసంగా నడిచి యశ్వంత్‌పూర్ రైల్వేస్టేషన్ చేరుకున్నాను.

రైలు ఎక్కుతుండగా కాలుజారి పడబోతున్న సమయంలో ఏదో ఒక అద్భుతశక్తి నన్ను లోపలికి నెట్టింది. 2008 ఏప్రిల్ 1న తిరుపతి నుండి ఫలమనేరు వెళ్తుండగా నేను ప్రయాణి స్తున్న బస్సుకు యాక్సిడెంటు జరిగింది. అయినా నాకు ఎటువంటి ప్రాణాపాయం కలుగకుండా స్వల్ప గాయాలతో ప్రభువు నన్ను రక్షించాడు.

ఈ విధంగా యేసుప్రభువు నన్ను గమనించి, ఆదరించి, నాకు రక్షణ అనుగ్రహించి అనేక ఆపదల నుండి రక్షించి, మనసు నెమ్మదిగా జీవించననుగ్రహించినందుకు ఆయనకు వందనములు.

క్విజ్

## మే నెల ప్రశ్న ? 42

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

1. **జ్ఞానము, వివేకము అనగా ఏమి?**
2. **నీతి మనకు ఎప్పుడు కలుగును?**
3. **ఇశ్రాయేలీయులను మన్నాతో పోషించుటలో దేవుని ఉద్దేశమేమి?**

**(ద్వితీయోపదేశకాండము 1-10 అధ్యాయాలు)**

**ఏప్రిల్ నెల ప్రశ్నకు జవాబులు :**

1. తెలిసి, తెలియక పాపము చేసివారు ఆ పాపము ఒప్పుకొని పాపపరిహారార్ధముగా గొఱ్ఱెపిల్లను అర్పించ వలెను. గొఱ్ఱెపిల్లలు తేజాలని యెడల రెండు తెల్లగువ్వలు. అవి దొరకని యెడల గోధుమపిండి తేవలెను.
2. శృంగధ్వని - బూరల ధ్వని. అది యూదుల పండుగ దినము.

**ప్రయత్నించినవారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి నీలిమ, కావలి**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| శ్రీ గబ్రియేలు | గంగూరు | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాద్ | 1000 |
| రెవ.డా॥కె.జోసఫ్, ఐ.ఇ.ఆర్.యఫ్ | ఒంగోలు | 1000 |
| డా॥ పి. హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| రెవ. డా॥ యం.యస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీమతి శారా మార్గరెట్ | ఎర్రుపాలెం | 1000 |
| శ్రీమతి యస్. శ్యామల | కొత్తపట్నం | 500 |
| అపొ. ఎబినెజరు | హైదరాబాద్ | 500 |
| రెవ. డా॥ ఎబినెజరు | విజయవాడు | 500 |
| శ్రీమతి వయలెట్ రాజకుమారి | నెల్లూరు | 500 |
| శ్రీ షేక్ అశోక్ | నెల్లూరు | 500 |
| డా॥ సతీష్ | కావలి | 500 |
| పాస్టర్ కృపానందం | ఈదర | 500 |
| రెవ.డా॥ విక్టర్ అబ్రాహాం | కందుకూరు | 500 |
| వై. మోహన్ | హైదరాబాద్ | 500 |
| కుమారి మృదుల - జయమ్మ | కావలి | 300 |
| శ్రీ దేవకుమార్ | నాయుడుపాలెం | 300 |
| శ్రీ చీమకుర్తి జాన్ వెంకటేశ్వర్లు | ఒంగోలు | 200 |
| శ్రీమతి కె. సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీ జె. ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి ఫ్లోరా | చెన్నై | 200 |
| శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలుదానం | నెల్లూరు | 200 |
| రెవ. బొంతా సుధాకర్ | కావలి | 200 |
| రెవ. బొంతా కరుణాకర్ త్యాగరాజ్, | కావలి | 200 |
| శ్రీ వాసుదేవ్ | విజయవాడ | 200 |
| పాస్టర్ డేవిడ్ నీలకంఠ్ | నెల్లూరు | 200 |
| శ్రీ కె. జఖరయ్య | హైదరాబాద్ | 150 |
| శ్రీ సుగుణభూషణరావు | చీరాల | 150 |
| శ్రీ హనుమంతరావు | చీరాల | 150 |
| శ్రీ చౌదరి | చీరాల | 150 |
| శ్రీమతి సుగుణ సుశీల | కావలి | 150 |
| శ్రీ టి. సుధాకర్ | చీరాల | 150 |
| శ్రీ హోసన్నా | కావలి | 150 |
| మారణాత విశ్వాస సంఘం | విశాఖపట్నం | 150 |



## ఎస్.యం.ఎస్. పరిచర్య



**ఎవరికైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు **ఎ.యన్.ఆర్.జక్కంగారు** ప్రతినెల రూ. 1000/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



సీరియల్

# అత్యంత ప్రియమైన అమ్మ

2

**(దేవుని బలిష్టమైన చేతిలో దీనపాత్ర కీ.శే. శ్రీమతి వై.యస్. జయమ్మ)**

## బాల్యం మరియు ఆత్మీయ జీవితం :

క్రీ.శ. 1930వ సంవత్సరం జూలై నెలలో నా తల్లి జయమ్మ పులివెందులకు సమీపంలో వున్న పెద్దకుడాల గ్రామంలో జన్మించింది.

మా అమ్మమ్మ మరియమ్మకు కలిగిన సంతానంలో నా తల్లి మాత్రమే బ్రతికింది. మా తల్లి పసిప్రాయంలో వుండగానే మా తాత సుబ్బారెడ్డిగారు మరణించారు. మా అమ్మమ్మ మా తండ్రి బంధువు కాబట్టి ఆమె పెద్దమ్మ కుమారుడైన వెంకటరెడ్డి (మా తాత) దగ్గర వుండుటకు బలపనూరు గ్రామం వెళ్లింది. తన కుమార్తె సంతోషంగా వుండాలని మా అమ్మమ్మ ఎంతో కష్టపడి పనిచేసేది. బాల్యం నుండి క్రైస్తవ పాఠశాలల్లో చదివే అవకాశం మా అమ్మకు కలిగింది. ఆమె ఎస్.ఎస్.ఎల్.సి. చదువుచుండగా శ్రీ వై.ఎస్.రాజారెడ్డిగారితో వివాహమైంది వివాహమైన తరువాత కూడ ఆమె తన చదువు కొనసాగించి ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షల్లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. తదుపరి ఆమెకు కుమారుడు జన్మించటం వలన అంతటితో చదువు ఆపివేసింది. ఆమె జ్యేష్టకుమారుని పేరు వై.ఎస్. జార్జిరెడ్డి.

మా తాతగారు శ్రీ వై.ఎస్.వెంకటరెడ్డిగారు ముందుగానే యేసుప్రభువును అంగీకరించాడు. తన పిల్లలందరికీ బాప్తిస్మం యిప్పించాడు. ఆ ప్రాంతంలో క్రీస్తును అంగీకరించిన వారిలో మా తాత మొదటి వ్యక్తి. అందువలన ఆయన ఎంతో శ్రమపడినాడు. ఎందుచేతనంటే ఆయన బంధువులు ఆయనను వెలివేసి, ఆయన స్వగ్రామమైన బలపనూరు నుండి ఆయనను పంపివేశారు. మా కుటుంబంలో దేవుని విత్తనం ప్రథమంగా వేసినవాడు మా తాత. ఇప్పుడు మేమంతా ఆయన ఆత్మీయ పంట కోస్తూ ఆనందిస్తున్నాం. నా తల్లి తొలి బాల్యదశ రెవ. సత్యా జోసఫ్ కుటుంబంతో గడిపింది.

రెవ. వై. సత్యాజోసఫ్‌గారు జిల్లా క్రైస్తవ సంఘ సేవకుని పదవికి నియామకమైన మొదటి భారతీయుడు. ఈయన 1930వ సంవత్సరం నుండి 1946వ సంవత్సరం వరకు భారతదేశంలో తన పరిచర్యను పులివెందులలో జరిగించాడు. ఆ కాలంలోనే పులివెందులలో రెవ.వై. సత్యా జోసఫ్‌గారి ద్వారా సి.యస్.ఐ. ఆలయం నిర్మించబడింది. తరువాత 1996వ సంవత్సరంలో ఆలయ స్వర్ణోత్సవ సందర్భంగా ఆ మందిరానికి 'యాడికి సత్యా జోసఫ్ జ్ఞాపకార్థ ఆలయం' అని నామకరణం చేయుటకు నా తల్లి చొరవ తీసుకుంది. ఇది తన ఆత్మీయ గురువుకు ఆమె యిచ్చిన బహుమానం.

మా అమ్మ ప్రాథమిక విద్య పులివెందులలోని లండను మిషను పాఠశాలలో జరిగింది. ఈ పాఠశాలను రెవ. సత్యా జోసఫ్‌గారు మరియు మా తాత వెంకటరెడ్డిగారితో కలిసి నిర్మించారు. వీరు మంచి స్నేహితులు. మా అమ్మను మరియు మా అమ్మమ్మను వారి అవసరతలో, దుఃఖ సమయంలో వారు ఎంతగానో ఆదరించారు. ఆయన పర్యవేక్షణలో మా అమ్మ ఆత్మీయంగా ఎదగడం దేవుని ప్రణాళిక. రెవ. సత్యా జోసఫ్ గారు మరియు ఆయన భార్యకు వున్న దైవభక్తి కారణంగా మా తల్లి బాల్యంలోనే క్రీస్తు వైపుకు ఆకర్షింపబడింది. ఈ దంపతులు మా తల్లికి ఆత్మీయ తల్లిదండ్రులు. బాల్యదశలో క్రీస్తుతో ప్రయాణించడం ప్రారంభించిన మా అమ్మ ఎన్నడూ వెనుదిరగ లేదు. మా తండ్రి వై.ఎస్. రాజారెడ్డిగారితో మా తల్లి వివాహం కుదుర్చుటలో రెవ. సత్యాజోసఫ్‌గారు ప్రముఖ పాత్ర వహించారు.

మా తల్లి బాల్యదశ గురించిన సమాచారం కొంత సేక రించుటకు నేను రెవ. సత్యా జోసఫ్‌గారి కుమారుడు శ్రీ వసంత్ జోసఫ్‌గారి దగ్గరకు వెళ్లాను. ఆయన మా అమ్మ కంటే మూడు సంవత్సరాలు చిన్నవాడు. మా తల్లి బాల్య దినాల్లో ఆలయ ఆవరణంలో ఆయనతో ఆటలు ఆడుకునేది. ఆయన మా అమ్మని తన పెద్దక్కగా భావించాడు. ఆమె మృదుభాషిణియని, ఎంతో మర్యాదగల బాలికగగా వుండేదని, తనను ఎత్తుకొని తిరిగేదని చెప్పాడు. తమ బాల్య సంఘటనలు వివరించేట ప్పుడు ఆయన ముఖము ఆనందంతో వెలిగిపోయింది. మా అమ్మకి చివరి వరకు ఆయన మంచి స్నేహితునిగా వున్నాడు. ఆయన కాలు తీసివేయబడిన తరువాత పడక మీద వున్న ప్పుడు మా అమ్మ ఆయనను తరచుగా దర్శించటం నాకు జ్ఞాపకముంది. ఆమె ఎంతో బలహీనంగా వున్నప్పటికీ, ఆయనను చూడాలని కోరేది. మా అమ్మకు స్వంత అన్నద మ్ములు, అక్కచెల్లెండ్రు లేని కారణంగా ఆమె అతన్ని స్వంత తమ్మునిగా చూసింది.

తరువాత మా అమ్మ జమ్మలమడుగులో వున్న లండను మిషను బాలికల పాఠశాలకు వెళ్లింది. అక్కడ నుండి ఆమె మద్రాసులోని బెంటిక్ పాఠశాలలో 8వ తరగతి నుండి చదువుటకు మా అత్త రాజమ్మతో కలిసి వెళ్లింది. అక్కడ కూడ మా అమ్మ ఆలయానికి క్రమంగా వెళ్లేది. మా అత్త రాజమ్మ, మా అమ్మ ఒకే తరగతి వారు. మా అమ్మ ఆ తరగతికి నాయకురాలిగా వుండేదని, మురికి వాడల్లో పాఠశాల చేపట్టిన సామాజిక సేవ చేయడంలో ఎంతో ఆసక్తి చూపేదని మా అత్త చెప్పింది. వారు పేద పిల్లలను చేరదీసి, వారికి స్నానం చేయించి, శుభ్రమైన బట్టలు తొడిగి వారికి క్రీస్తు గురించి చెప్పేవారు.

మా అమ్మ మొదటి నుండి క్రైస్తవ పాఠశాలల్లో మాత్రమే చదువుట వలన యేసుక్రీస్తు గురించి తప్ప ఆమెకు ఏ ఇతర దేవుళ్ళు, దేవతల గురించి తెలియదు. ఆది నుండి అంతము వరకు ఆమె యేసుక్రీస్తును ఎంతో నమ్మకంగా వెంబడిం చింది. ఆమెకు మంచి క్రైస్తవ పునాది వుంది కాబట్టి తన గృహాన్ని 'నిత్యమూ వుండే బండ అయిన క్రీస్తు ప్రభువు' అను పునాది మీద కట్టుకుంది. "వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసరి ఆ యింటి మీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు" (మత్తయి 7:25). ప్రారంభం నుండి ఆమె తన ఆత్మీయ గృహాన్ని క్రీస్తు అను బండ మీద కట్టుకున్నందుచేత తన జీవితంలో వచ్చిన అనేక ఒడిదుడుకుల్లో ఏ మాత్రం చలించ లేదు. ఈ పుస్తకాన్ని చదువుచున్న పాఠకులందరూ ఆమె మాదిరిని అనుసరించాలని, తమ ఆత్మీయ గృహాలను క్రీస్తు అను బండ మీద కట్టుకోవాలని ఆశిస్తున్నాను.

**ఆదర్శ స్త్రీ మూర్తిగా ఆమె పాత్ర :**

దేవుడు గొప్ప ఉన్నత ఉద్దేశంతో స్త్రీని సృజించాడు. పురుషునికి సాటియైన సహాయం అవసరమని, అతని జీవితంలోని ప్రతి అడుగులో స్త్రీ సహకారం అవసరమని ఆయన తలంచాడు. దేవుని ఉద్దేశ ప్రకారం ఒక స్త్రీ జీవించినప్పుడు, ఆమె జీవితం సంతోషంగా వుంటుంది. అదే సమయంలో దేవుని మహిమపరచుటలో ఇతరులకు మాదిరిగా వుంటుంది. ఆమె మంచి భార్యగా వున్నప్పుడు, ఆమె తన భర్తకు కిరీటంగా వుంటుంది. ఆమె బాధ్యతగల తల్లిగా వున్నప్పుడు, ఆమె సమాజానికి మంచి పిల్లలను అందిస్తుంది. ఆ విధంగా ఈ ప్రపంచాన్ని యోగ్యమైన నివాస స్థలంగా చేస్తుంది. మా అమ్మ మంచి భార్య, మంచి తల్లి. ఆమె దీనత్వంతో దైవభక్తి కలిగి జీవించింది. దేవుని భయము మరియు నీతి ఆమె ఆభరణాలు. ఆమె భక్తిగా జీవించటం వలన ఆమె కుటుంబానికి ఆశీర్వాదకరంగా మారింది. తద్వారా ఆమె జీవితంలోని ప్రతి అడుగులో దేవుణ్ణి మహిమపరచింది. ఈ ప్రపంచంలోని స్త్రీలందరూ అనుసరించగల మాదిరితో కూడిన జీవితం నా తల్లి కొనసాగించింది. "జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకును" (సామెతలు 14:1).

మా అమ్మ పెద్ద ఉమ్మడి కుటుంబంలో కాపురం చేసింది. ఆమె తల్లి సహాయంతో ఆ కుటుంబంలోని వారందర్నీ సంతోషపరచుటకు ప్రయత్నించింది. ఆమె ప్రతి ఒక్కరితో సఖ్యతగా వుండేది. అందువలన పెద్దవారు మొదలుకొని చిన్నవారి వరకు అందరూ ఆమెను ఎంతగానో ప్రేమించారు. ఆమె ఎవరితోను ఎన్నడు వాదం పెట్టుకోలేదు. ఎల్లప్పుడు సంతోషంగా వుండేది. కుటుంబంలోని వారందరి బాగోగులు తానే స్వయంగా చూసేది. నా తల్లిదండ్రులకు రెండవ కుమారుడు వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జన్మించినప్పుడు, పిల్లలందరూ వారి స్వంత గృహాల్లో వున్నట్లయితే, ఎంతో సుఖంగా వుంటారని మా తాత తలంచాడు. అందునుబట్టి వారిలో ప్రతి ఒక్కరికి ఒక్కొక్క యిల్లు కట్టించి, వారి వారి కుటుంబాలు నివసించుటకు వారి వారి గృహాలకు పంపివేశాడు.

ఆ కాలంలో మా తల్లి వయసులో చిన్నదైనప్పటికీ మా అమ్మమ్మ సహాయంతో గృహాన్ని, పిల్లలను ఎంతో నైపుణ్యంతో చూసుకుంది. తరువాత మూడవ కుమారుడు జన్మిం చాడు. అతనికి వివేకానందరెడ్డి అని పేరు పెట్టారు. నేను మా అమ్మకు నాల్గవ సంతానం. ఆమెకు ఆడపిల్లలు అంటే చాలా యిష్టం. నాకు తోడుగా మరొక ఆడపిల్ల వుంటే బాగుం టుందని రెండు కాన్పులు ప్రయత్నించింది. అయితే ఆమెకు యింకా యిద్దరు కుమారులను యివ్వాలని దేవుని చిత్తమై వుంది వారికి సుధీకర్‌రెడ్డి మరియు రవీంద్రనాథ్‌రెడ్డి అని పేర్లు పెట్టారు.

దేవునియందు ఆమెకు వున్న ప్రగాఢ నమ్మకంతో ఆమె తన పిల్లలను పెంచుటలో బైబిలు నియమాలు పాటించింది. సామెతలు 22:6లో ఈ విధంగా వ్రాయబడివుంది. "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు". కనుక ఆమె మమ్ములను చదివించింది, ప్రోత్సాహపరచింది. అన్నిటికి మించి క్రీస్తు వైపుకు నడిపించి, మా విశ్వాసమును దేవుని వాక్యముపై వుంచులాగున మమ్మును పెంచింది.

(సశేషం)

# సువార్తలలోని యేసు కథ

78

వెంటనే జనం చెల్లాచెదురుగా వెళ్లి తలా ఒక రాయి చేత తీసికొని యేసును కొట్టాలని ఆయన వైపు చూశారు. కాని వాళ్లకు ఆయన కనిపించలేదు. వాళ్లు తలా ఒక దిక్కున ఆయనను వెదుకుతు పోయారు. 'ఆయన అక్కడే ఉన్నా, వాళ్లు ఆయనను చూడలేక పోయారు కదూ' అన్నాడు తన అన్న యాకోబుతో యెహాను. 'కాదు, ఆయన వారికి కనబడకుండా దాగెను' అన్నాడు యాకోబు.

ఈసారి ఆయన దేవాలయంలోనికి మరలా ప్రవేశించడు అని శిష్యులు తలంచారు. ఎందుకంటే పరిసయ్యుల కోపం యేసు యెడల పరాకాష్టకు చేరింది. ఆయన శత్రువులు ఇప్పుడు తెగించియున్నారు. యేసుపై వారి కోపం కట్టలు తెంచుకొని ప్రవహిస్తుంది.

కొన్ని వారాలు గడచిపోయాయి. సబ్బాతురోజు ఉదయం యేసు తన శిష్యులతో దేవాలయము వైపుగా నడుస్తున్నాడు. కొన్నిరోజుల క్రితం యూద మతాధికారులతో బహు కఠినమైన వాగ్వాదం జరిగిన చోటును దాటిన తర్వాత హుల్దా ద్వారము దాటక ముందే శిష్యులు ఒక గ్రుడ్డివాని విషయం మాట్లాడుకుంటున్నారు. వాదన కొంచెం హెచ్చు స్థాయికి చేరిన తర్వాత పేతురు ప్రభువు దగ్గరగా వచ్చి 'బోధకుడా వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా? వీని కన్నవారా? అని అడిగాడు. యూద మతము మనుష్యులచే నడిపించబడుతున్నది. ధర్మశాస్త్రములో వున్న ప్రతి ఆజ్ఞకు శాస్త్రులు లెక్కలేనన్ని అనుబంధ ప్రశ్నలు తగిలించారు. సామాన్యుడు ఏమి చేసినా బోధకులు తప్పు పట్టేవారు. సబ్బాతు దినమున భిక్షం అడుక్కోవటం కూడ నేరమే. ఆరురోజుల అడుక్కున్న బిచ్చగాడు సబ్బాతు దినాన విశ్రమించాలి. ఇప్పుడు ఈ పుట్టుగ్రుడ్డి ఇలా రోజూ అడుక్కునే విధంగానే నిలబడ్డాడు.

పాపం అనేది పెద్దలేకాదు, కడుపులోని శిశువులు కూడా చేస్తారనేది ఓ వాదన. అంతేకాక వంశపారంపర్యంగా కూడ పుట్టేవారు, వారు పోయినా, వారి పాపమును దానికి చెందిన శిక్షను భరించవలసి వుంటుందని బోధిస్తారు. యూదుల తలమండులోని పాపము లేకుండా మరణం లేదు. ఆజ్ఞాతి క్రమము వలన బాధలు వస్తాయి అని వ్రాయబడింది.

యేసుప్రభువు ఇంతకుముందు ఎంతోమంది గ్రుడ్డివారి కళ్ళు తెరిపించాడు. ఇక్కడ నిలబడ్డ వ్యక్తి నలభై సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న వాడు. అంటే పాపశిక్షను సగంకంటే ఎక్కువ జీవితంలో భరించినవాడు. కనుక అతని జీవితం చివరిదశలో వున్నది. అతను యేసును స్వస్థత అడగలేదు కనుక శిష్యులకు ఏమీ సంబంధంలేని విషయం. అయినా యేసు నిలిచి శిష్యులవైపు తిరిగి 'ఇతను కాని ఇతని తల్లి దండ్రులు కాని పాపం చెయ్యలేదు. దేవుని శక్తి ఇతని జీవితం ద్వారా ప్రదర్శింపబడాలని గ్రుడ్డివానిగా పుట్టాడు. సూర్యాస్త మయం అయ్యేలోగా మనం నన్ను పంపిన వాని కార్యం చెయ్యాలి. రాత్రి రాబోతుంది. అప్పుడు ఎవ్వరూ పనిచెయ్య లేదు. ఈ ప్రపంచంలో నేనున్నంతకాలం నేను దానికి వెలుగును' అంటూ గ్రుడ్డివానికి దగ్గరగా వచ్చాడు ఆ గ్రుడ్డివాడు యేసు మాటలను జాగ్రత్తగా వింటున్నాడు. ఎవరో తనకు చాల దగ్గరగా వచ్చారని తెలుస్తుంది. తనకేమైనా సహాయం చేస్తారేమోనని ఆలోచిస్తున్నాడు.

యేసు నేలమీదకు వంగి కొంత ఉమ్మి నేలమీద వేసి తన వ్రేలితో అక్కడ బురదచేసి, ఆ బురద గ్రుడ్డివాని రెండు కండ్ల మీద వ్రాశాడు.

మట్టి, ఉమ్మి కలసిన మిశ్రమము కంటి వ్యాధులను బాగుచేస్తుందని ప్రజలకు అందరికి తెలుసు. కాని పుట్టు గ్రుడ్డివానికి స్వస్థత ఎలా వస్తుంది. పేతురు యాకోబు ఒకరి ముఖం ఒకరు చూసుకుంటున్నారు. 'వెళ్లి సిలోయము కోనేటిలో కడుగుకో' అని యేసు ముందుకు నడిచాడు. శిష్యులందరూ యేసును వెంబడించారు.

సిలోయము కోనేరు దేవాలయానికి దగ్గర్లోనే వుంది. కాని అందులో నుండి నీటిని చేరుకోవటానికి కొంత కష్ట పడవలసి వుంది. యేసు వలన బురద చేయబడిన కన్నులు కడుగుకొనేటప్పటికి కొంత సమయం పడుతుంది. ఈ సమయంలో కండ్ల మీద బురదపూసే ముందు పూసిన వ్యక్తి యేసు మాట్లాడిన మాటలు ఆలోచనలోనికి వస్తున్నాయి.

ఇప్పటికి తన జీవితం నలభై సంవత్సరాలకు పైమాటే. తన తల్లి చెప్పింది. పుట్టినప్పట్నుండి చీకటి మాత్రమే తెలుసు. అయితే బురద తన కండ్ల మీద పెట్టకముందు, సూర్యా స్తమయం అయ్యే లోపల మనం నన్ను పంపిన వాని కార్యము చెయ్యాలి, రాత్రి రాబోతుంది అప్పుడు ఎవ్వరూ పని చెయ్యరు. సూర్యుని వేడిమి తను ఎరుగును. సూర్యుడు తన నెత్తి మీదకు వచ్చి తల కాలిపోతునప్పుడు మధ్యాహ్నమని తనకు తెలుసు. కాని వెలుతురు చీకటి తనకు తెలీదు.

ఇప్పుడు ఈ బురద కళ్ళకు పూసిన యేసు సిలోయము నకు వెళ్ళి కడుగుకో అన్నాడు. ఆయన స్వరములో దయ వున్నది. ఆజ్ఞ వున్నది. ఈ గడ్డమీదనే పుట్టాను. ఈ పట్టణంలో పెరిగాను. వందలో, వేలో లెక్కలేనన్నిసార్లు సిలోయము కోనేటికి వెళ్లి నీళ్లు త్రాగాను. ఈ నీళ్లు త్రాగితే పుణ్యం వస్తుందంటారు. ఎప్పుడో రెండు వందల సంవత్సరాల క్రితం హిజ్కియా రాజు కిద్రోను వాగు అవతల నుండి 1770 అడుగుల పొడవైన సొరంగపు కాలువ ద్వారా వచ్చే నీరు ఇప్పుడు తను కండ్లు కడుగు కోవడానికి తయారైనదా? ఏ నీళ్ళయితే ఏమి కండ్లు కడుగు కోవడానికి? చిన్నప్పుడు చదువుకోవటానికి కండ్లు లేకున్నా సమాజ మందిరములో చిన్నపిల్లలకు చదువు చెప్పే బోధకుల మాటలు శ్రద్ధగా వినేవాడిని. ఎలీషా ప్రవక్త నయమాను కుష్ఠరోగము పోవడానికి ముప్పయి మైళ్ళ దూరంలో వున్న యోర్దాను నదికి వెళ్లి ఏడుమారులు స్నానం చేయమన్నాడు దగ్గర్లో నీళ్లు లేకనా?

మెస్సయ్య వస్తే ఈ లోక రాజ్యాలన్నీ తీసివేసి జయించి దావీదువలె పరిపాలిస్తాడని వీరందరు విశ్వసిస్తారు కాని తను మాత్రం మెస్సయ్య వస్తే నీతి న్యాయములు కలిగి, నాలాటి దీనుల హీనులను కరుణిస్తాడని నమ్ముకున్నాడు. ఇప్పుడు సిలోయము నీటితో ఒక్కసారి కడుక్కోమని యేసు చెప్పాడు. ఆయన మాట మీద తనకు నమ్మకమున్నది.

కోనేటికి వచ్చిన తర్వాత లోపలికి దిగటానికి ఎవరో వచ్చి తన చెయ్యి పట్టుకున్నారు. చిన్నగా మెట్లు దిగి వంగి రెండు చేతులు జోడించి నీళ్లు తీసికొని ముఖం మీద పోసికొని మరలా నీళ్ళతో కండ్లు కడుగుకున్నాడు. ఒక్కసారి కన్నులు భరించలేని వెలుతురు కలిగింది. యేసే ఆయనే వెలుతురు. ఇంతకు ముందు చీకటిలో కారుచీకటిలో కూర్చుని చేతులతో తడవుకుంటూ దిగిన మెట్లు ఇప్పుడు తను వాటిని చూస్తూ పైకి ఎక్కాడు ఎక్కడ చూసినా మనుష్యులు. వాళ్లు కాళ్ళు చేతులు తల వెంట్రుకలు, కండ్లు, గొంతులు వస్త్రములు అన్నీ ఇంతకు ముందు వూహించినవే. ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాడు. యేసును చూడాలి. చాలా కాలంగా యేసును గురించి విన్నాడు. కాని ఆయనను చూడాలను కోలేదు. ఎందుకంటే అప్పుడు తనకు కళ్ళులేవు. యేసు తన కండ్లమీద ఉమ్మితో చేసిన బురద పూసి కడుక్కో అన్నాడు. అలాకాకుండా బురద పూయకుండానే తన కండ్లు తెరువ గలడు. అలా తెరచివుంటే అప్పుడే ఆయనను చూచియుండే వాడు. ఆయన అలా చేయలేదు. ఇప్పుడు తనకు ఆయన ప్రసాదించిన కండ్లతోనే ఆయనను వెదకి కనుక్కోవాలి. తను తడవి కర్రతో చేతులతో తడవుకుంటూ ప్రతిరోజూ నడిచిన దారిలోనే. ఆ దారికిరు వైపుల వున్న భవంతులు, ఎత్తుపల్లాల రహదారిని కన్నులతో చూస్తూ తన ఇంటివైపుగా నడుస్తున్నాడు.

తనను రోజూ పలకరించే వాళ్లు కొందరు, వాడుకగా దయచూపించే వాళ్ల గొంతు విని వాళ్ళు ఇలా వుంటారు కదా అనుకుంటూ వారి వైపు చూసినా వారు తనని పరాయి వానిగానే ఎన్నడూ ఎరుగని వారివలె చూసి ప్రక్కకు చూస్తు న్నారు. కాని వారిని తన కన్నులతో చూడగలగటం ఎంతో భాగ్యము. తన కళ్ళతో అందరి కళ్లు చూడగలుగు తున్నాడు కాని తన కళ్ళని తను చూసుకోలేదు కదా. యేసును చూడాలి. ఈ వస్త్రములను మార్చుకోవాలి. తన వస్త్రములు చూచి వారు తను అడుక్కొనే వానిగా చూస్తున్నారు. కాని తన కండ్లని చూసి కాదు అని అనుకుంటున్నారు.

తల్లిదండ్రులు ఎక్కడున్నారు? ఇంటి వీధికి వచ్చాడు. ఎవరూ పట్టించుకోలేదు. ఇంటి ముందు నిలుచున్న తల్లి, తండ్రి తనను గుర్తించి పరుగెత్తుకుంటూ వచ్చి కౌగలించు కున్నారు. వారి ఆశ్చర్యానికి అవధులు లేవు. ఎలా వచ్చాయి? ఎలా వచ్చాయి? నీ కళ్ళు ఎలా వచ్చాయి. అంటూ సంతోషం పట్టలేకపోయారు.

# ఏది నిజము? ఏది అబద్ధము?

**(లోకానికి బైబిల్ సవాల్)**

అమెరికాలోని హేతువాదులు వ్రాసిన 'ది బైబిల్ హేండ్‌బుక్' అను గ్రంథము నుండి యస్.వి. బ్రహ్మంగారు 'బైబిల్ బండారము' అను పుస్తకమునకు వేటపాలెంలోని స్వర్గీయ ఫ్రాన్సిస్‌గారు జవాబులు వ్రాశారు. వాటిలో కొన్ని 'నిత్యజీవజలము' అను మా మాసపత్రికలో పూర్వము ప్రచురించాము.

ప్రస్తుతము 'ది బైబిల్ హ్యాండ్‌బుక్'లోని అసంబద్ధాలకు 'ఏది నిజము? ఏది అబద్ధము?' అను శీర్షికన శ్రీ వి. శేఖర్‌రెడ్డిగారు ఇచ్చిన జవాబులు ప్రచురిస్తున్నాము.

శేఖర్‌రెడ్డిగారు నెల్లూరు జిల్లా, రెడ్డిపాలెం నివాసి. ఒక హిందూ కుటుంబమునకు చెందినవారు. ఈయన మునీశ్వ రుదు అను దేవునికి భక్తునిగా వుండి ఆయన యొక్క ఆచారాలు, వ్యవహారాలు ప్రతినిత్యం చేస్తుండేవారు. ఈయన నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం శివకోటారెడ్డి దగ్గర యోగ విద్యను అభ్యసించారు. వీరు యోగములో కూర్చున్నప్పుదు, వారు నమ్మిన ఆత్మలను ఎదుటివారి మీద ప్రయోగించేవారు. ఈ ప్రయోగంలో గెలిచిన వారి ముందు బలహీనులు తలవంచి ముందుకు వంగిపోయేవారు. శేఖర్‌రెడ్డిగారు ప్రతిసారి తన గురువు దగ్గర ఓడిపోయేవారు. ఇది ఇతనికి చాలా బాధగా వుండేది.

ఒకరోజు ఈయన రెడ్డిపాలెం గ్రామములో వున్నప్పుదు ఒక పవిత్రమూర్తి ప్రభువు తల్లి కనబడి దేవుని యొక్క గ్రంథములు వ్రాయమని ప్రోత్సహించెను. ఈయన బైబిలు గ్రంథము చదివి క్రైస్తవుడుగా మారాడు. అటు తరువాత ఈయన తన గురువు యోగమునందు కూర్చుని యేసుక్రీస్తును ప్రయోగించాడు. ఆయన ముందు నిలబడగల శక్తి లభించింది. ఆయన ఆశ్చర్యపోయినప్పుడు యేసే నిజమైన దేవుడని నిరూపించుటకు మాత్రమే ఆయనను శిక్షించి ఓడించమని యేసు ప్రభువును వేడుకొనగా 'నేను ఈ లోకమునకు రక్షించుటకు వచ్చితినిగాని శిక్షించుటకు రాలేదు. నీవు గ్రంథములు వ్రాయుము' అని చెప్పెను. అటు తరువాత శేఖర్‌రెడ్డిగారు పుస్తకములు వ్రాయుట మొదలు పెట్టిరి. కాని ఈయనలో తన గురువును ఓడించాలి, నిజమైన దేవుడెవరో నిరూపించాలి అన్న తలంపు పోలేదు. వెంటనే దేవునిలోని పరిశుద్ధులైన ఇరువురి ఆత్మలను ప్రయోగించారు. తన గురువు తన కాళ్లముందు తలవంటి ఓటమిని అంగీకరించారు. యోగము నుండి బయటకు వచ్చిన తర్వాత ఆ గురువు 'నన్ను ఓడించిన ఆ ఆత్మలు ఎవరు?' అని శేఖర్‌రెడ్డిని అడిగెను. అందుకు ఆయన యేసుక్రీస్తు యొక్క గొప్ప భక్తుల ఆత్మలు అని చెప్పెను. అటు తరువాత ఆ గురువు ప్రభువు విశ్వసించి బైబిలు తీసుకొని చదివి నిజదేవుని నమ్మెను. అటు తరువాత శేఖర్‌రెడ్డికి మానసిక ప్రశాంతత లభించింది. దీనితో అనేక పుస్తకములు గ్రంథ రూపములో రచించారు.

హేతువాదుని ప్రశ్న - 1

**దేవుడు తినవద్దనిన పండును తినినప్పటికిని 930 సం॥లు బ్రతికిన ఆదాము?**

ఆది. 2:17 'అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను'.

ఆది. 5:5 'ఆదాము బ్రదికిన దినములన్నియు తొమ్మిది వందల ముప్పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను'.

**జవాబు :** ఎఫెసి. 2:1 'మీ అపరాధములచేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రతికించెను'. 2పేతురు 3:8 'ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరములవలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి'. ప్రకటన 3:1 'నీ క్రియలను నేనెరుగుదును. ఏమనగా జీవించుచున్నావన్న పేరు మాత్రము న్నదిగాని నీవు మృతుడవే'. ఒకడు భార్యబిడ్డలను వేధించి బాధించి త్రాగి మత్తుడై రోడ్డు ప్రక్కన పడియుండుట, అట్టివాడు చచ్చిన వానితో సమానమేగదా! వాడి వలన ఎవరికి ప్రయోజనము? 2పేతురు 3:8లో వలె దేవుని దినము వెయ్యి సంవత్సరాలు గడవక ముందే అనగా దేవుని వెయ్యి సంవత్స రాల దినమునందే ఆదాము మరణించుట జరిగింది.

హేతువాదుని ప్రశ్న - 2

**జంతువులదా, మనుష్యులదా ఎవరి సృష్టి ముందు?**

ఆది. 1:25,26 'దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆయా జాతుల ప్రకారము పశువులను, ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును

చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు-మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము' (మానవుడు జంతువుల తరువాత చేయబడెను).

ఆది. 2:18,19 'మరియు దేవుడైన యెహోవా - నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదుననుకొనెను. దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేల నుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను'. (మానవుడు జంతువులకు ముందు చేయబడెను).

**జవాబు:** ప్రభువు నరుని సమస్త సృష్టికి ఏలికగా నియమించ దలచి ముందు జంతు జాలమును సృష్టించి తర్వాత సృష్టికి ఏలికగా నియమించదలచిన నరుని కలిగించెను. ఆదికాండం మొదటి అధ్యాయం సంపూర్ణంగా సూర్యచంద్ర నక్షత్రాదులను సృష్టించిన లగాయతు సముద్ర జలజీవరాసులు, భూమి మీద వృక్షజాతులు పశుపక్ష్యాదులు మొదలగునవి ఎప్పుడెప్పుడు ఏ విధంగా సృజించినది తెల్పియున్నారు. పైగా దేవుడు ముందు నిర్ణయించుకున్నది మనిషినే. ఆయన మనిషిని నిర్ణయించు కొనని యెడల తోటను వేయవలసిన అగత్యమేమి? పశుపక్ష్యాదు లకు అడవులు, మైదానములు సరిపోవును గదా! ఆది. 2:18,19లో నేల నుండి నిర్మించి అనగా ఈ వాక్యభావమేమి? నేలమీదనే అనగా మట్టినుండియే నిర్మించిన పశుపక్ష్యాదులు అనియు ఇవి నరునికి అవసరము. నరుని మాత్రమే నేలమంటితో ప్రత్యేకముగా నిర్మించి తన ఆత్మను ఊదినాడు.

హేతువాదుని ప్రశ్న - 3

**కొడుకా? మనుమడా?**

ఆది. 11:12 'అర్పక్షదు ముప్పదియైదేండ్లు బ్రదికి షేలహును కనెను.

లూకా 3:35,36 'షేలహు కేయనానుకు, కేయినాను అర్పక్షదుకు... కుమారుడై యుండెను'.

**జవాబు :** తాత పేరు మనుమనికి పెట్టుకొన్నందువలన అర్పక్షదులు అనువారు ఇద్దరయ్యారు.

హేతువాదుని ప్రశ్న - 4

**ఏది నోవహు దేవుడు చెప్పెను? 2 లేక 7?**

ఆది. 7:2 'పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును పెంటులు ఏడును, పవిత్రములు కాని జంతువులలో ప్రతి జాతి పోతును పెంటియు రెండును'.

ఆది. 6:19 'మరియు నీతో కూడా వాటిని బ్రతికించి యుంచుకొనుటకు సమస్త జీవులలో అనగా సమస్త శరీరుల యొక్క ప్రతి జాతిలోనివి రెండేసి చొప్పున నీవు ఓడలోనికి తేవలెను; వాటిలో మగదియు ఆడుదియు నుండవలెను'.

ఆది. 7:8,9 'దేవుడు నోవహునకు ఆజ్ఞాపించిన ప్రకారము పవిత్ర జంతువులలోను అపవిత్ర జంతువులలోను, పక్షులలోను నేలను ప్రాకువాటన్నిటిలోను, మగది ఆడది జతజతలుగా ఓడలోనున్న నోవహునొద్దకు చేరెను.

**జవాబు :** దేవుడైన యెహోవా మొదట ఆది. 6:19లో వలె రెండురెండుగా జీవము గలిగిన ఆడ మగ ప్రాణులను తీసు కోమని నోవహుకు తెలియజేసెను. అటు తరువాత ఆది. 7:2లోవలె పవిత్రమైన జంతువులు అనగా తినుటకు యోగ్యమైనవి ఏడు జతలు తీసుకోమని చెప్పినట్లుగా వున్నది. అయితే అదే వాక్యములో అపవిత్రమైన జంతువులు మాత్రము రెండు రెండుగా మాత్రమే తీసుకోమని చెప్పాడు. అటు తరువాత ఆది. 7:8,9లోవలె జంతువులు పవిత్రమైనవి లేక అపవిత్రమైనవి ఏవైన రెండు రెండుగా ఎక్కినట్లుగా వ్రాయబడి యున్నది. ఇక్కడ హేతువాదికి సంఖ్యలో తేడా వచ్చినట్లుగా ఈ వాక్యము ఒకదానికి ఒకటి వ్యతిరేకముగా ఉన్నవిగా భావించి తన విమర్శలలో ఒక విమర్శగా వ్రాశాడు. కాని ఇక్కడ మనము ఆత్మీయముగా ఆలోచిస్తే నోవహుకు దేవుడు జీవము కలిగిన ప్రాణులన్నింటిని రెండు రెండుగా తీసికోమని చెప్పి అటు తరువాత వారి పోషణార్థము మరియు ఆది. 8:20లో వ్రాయబడిన విధముగా బలి నిమిత్తముగాను ఏడు జతలు పవిత్రమైన జంతువులను తీసుకోమని చెప్పాడు. దీని అర్థము అన్ని ప్రాణులు రెండు రెండు జతలు మాత్రమే. మరి తినుటకు మరియు బలికి యోగ్యమైన పవిత్ర ప్రాణులు ఏడు జతలుగా తీసుకోమని చెప్పెను. మరి నోవహు అపవి త్రమైన మిగిలిన ప్రాణులు కూడ ఏడు జతలు తీసుకుంటాడే మోనని ఆలోచించి వాటిని మరియొకసారి గుర్తుచేస్తూ ఏడు జతలు తీసుకొన్నవి తప్ప మిగిలినవి ఏవైనను రెండు రెండుగానే తీసుకోమన్నాడు. అయితే ఈ జంతువులు ఓడను ఎక్కిన విధము ఆది. 7:8లో వ్రాయబడి యున్నది. ఎన్నిక చేయబడిన జంతువులలో పవిత్రమైనవి ఏడు జతలుగాను, అపవిత్రమైనవి రెండు జతలు అయినప్పటికీ, ఓడను ఎక్కిన ప్పుడు అవి రెండు రెండు జతలుగా ఆడ మరియు మగగా ఎక్కినట్లుగా వ్రాయబడి యున్నది. కాబట్టి ఆది. 8:20లో నోవహు బలి అర్పించినప్పటికి భూమి మీద ఆ జాతులు అంతరించిపోలేదు.

# North East West South వార్తలు

## మంచిర్యాలలో సువార్త సభలకు ఆటంకం

మంచిర్యాల, ఏప్రిల్ 4 : ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల పట్టణంలో గుంటూరు, గుడ్‌న్యూస్ మెసెంజర్స్ సంస్థ డైరెక్టర్ రెవ.డా॥ యం.యస్.శాంతవర్ధన్‌గారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 4,5,6 తేదీలలో నిర్వహించబడుతున్న శుభసందేశ స్వస్థత మహాసభలను బి.జె.పి., భజరంగ్‌దళ్, వి.హెచ్.పి, ఎ.బి.వి.పి. కార్యకర్తలు తీవ్ర ఆటంకం కలుగజేశారు. మతమార్పిడులను ప్రోత్సహిస్తున్నారన్న నెపంతో ఈ సభలను రద్దు చేయాలని స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు ఒక వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తులా మధుసూదనరావు, పట్టణ అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్, భజరంగ్‌దళ్ కన్వీనర్ రవీందర్‌రావు, విహెచ్‌పి నగర కార్యదర్శి శ్రీశైలం, ఎబివిపి జిల్లా కన్వీనర్ ఆంజనేయులు వున్నారు. అయితే పట్టణంలోని క్రైస్తవులు ఈ సంఘటన పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సభలు నిర్వహించటం వలన నేటి సమాజంలో పెచ్చరిల్లుతున్న చెడుభావాల నుండి ప్రజలను దూరపరచి, దేవునియందలి భయభక్తులతో జీవించులాగున సహాయపడగలవని, తద్వార సమాజంలో మంచిని పెంచుటకు దోహదపడుతుందని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు.

## ఐ.ఇ.ఆర్.ఎఫ్, ఒంగోలు వారి అద్భుత పరిచర్య

ఏప్రిల్ 5, హైదరాబాద్ : ఒంగోలు, క్లౌపేట, కృపాదానంవీధిలోని ఐ.ఇ.ఆర్.ఎఫ్. వారు ప్రభువు సంఘము తరపున రెవ.డా॥కె.జోసఫ్‌గారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మార్చి 31 నుండి ఏప్రిల్ 5 వరకు బైబిల్ క్లాసులు జరిగాయి. ఈ బైబిల్ క్లాసులకి 300 మంది పాస్టర్లు హాజరైనారు. ఇందులో ప్రసంగీకులుగా రెవ.డా॥కె. జోసఫ్‌గారు, రెవ.కె. సాగ్రాట్‌గారు, రెవ.కె.డానియల్‌గారు, పాస్టర్ సి.హెచ్. రమేష్‌గారు అనేక గొప్ప బైబిల్ సత్యాలతోపాటు వారికి ఆత్మీయ సత్యాలను తెలియపరిచారు. శ్రీమతి రేచల్‌జోసఫ్‌గారు కూడా వాక్య పరిచర్య చేశారు. రాబోయేకాలంలో వాక్యము కరువు అనే అంశము గురించి వివరించారు. బైబిల్ క్విజ్‌తో వారికి అనేకమైన వాక్యమర్మములను తెలియజేశారు. ప్రత్యేక ఆకర్షణగా శ్రీమతి మాధురిమరియన్‌గారు తన గాన మాధుర్యంతో యేసుక్రీస్తులో పరవసింపజేశారు. చిన్నపిల్లల నృత్యాల ద్వారా కూడా దేవుని మహిమపరచారు. నేటి పరిస్థితులను దృష్టిలో వుంచుకొని సంఘకాపరులను సిద్ధపరచుటలో ఈ యొక్క బైబిల్ క్లాసులు ఎంతో తోడ్పడ్డాయని హాజరైన సంఘకాపరులు సంతృప్తి వ్యక్తపరచారు.

## కోతకాలపు పండుగ వేడుకలు

కందుకూరు, ఏప్రిల్ 22 : ప్రకాశంజిల్లా, కందుకూరులోని బాప్టిస్టు హోం మిషన్‌వారు మిషన్‌కాంపౌండ్‌లో మే నెల 1వ తేదీ గురువారం ఉదయం 8-00 గంటల నుండి 'కోతకాలపు పండుగ వేడుకలు' జరుప నిశ్చయించినారు. ఈ కార్యక్రమములో ముఖ్య ప్రసంగీకులుగా డా॥పి.విక్టర్ అబ్రహాంగారు, రెవ.వి.దేవసహాయంగారు, రెవ.యస్.జాన్‌విల్సన్‌గారు ప్రసంగించెదరు. ఈ సంవత్సరం కోతకాలపు పండుగ వేడుకలు ఒక క్రొత్త తరహాలో 1500 మంది చిన్నపిల్లలతో జరుగను కాబట్టి ఈ కార్యక్రమమునకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతముగా హాజరుకావాలని నిర్వాహకులు కోరుచున్నారు. ఈ కార్యక్రమములో ప్రత్యేక ఆకర్షణగా రోమా పత్రిక మరియు ఎస్తేరు గ్రంథముల నుండి బైబిల్ క్విజ్ జరుగుతుందని, అందులో భాగంగా మంచి బహుమతులు కూడ ఇవ్వబడతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఇంకా ఉత్సాహ, సంతోష భరితమైన సంగీతము వినిపించుటతో పాటు, స్త్రీలకు, పిల్లలకు, యౌవనస్తులకు ఆటల పోటీలు, పెద్ద సినిమా తెరపై కార్యక్రమములు చూపించబడునని తెలియజేశారు. కావున ఆసక్తిగల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమమును సద్వినియోగము చేసికొని దేవుని ఆశీర్వాదములు పొందగలరని ఆశిస్తున్నాము.